18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 22 అక్టోబర్ 2024 | పేజీలు 13




## ప్రజా సమస్యల పరిష్కార వేదిక
# అర్జీలు త్వరితగతిన పరిష్కరించండి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, మిగిలిన ఫిర్యాదులపై ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్‌ఓ బి.పుల్లయ్య, చిత్తూరు ఆర్‌డీఓ శ్రీనివాసులులతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.



కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓ, ఆర్‌డిఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రూ.300కోట్లు దోచిన ఇసుక మాఫియాపై
# సీబీఐ విచారణ చేయాలి

**బీజేపీ నేతల డిమాండ్**

**చౌడేపలి, మేజర్‌న్యూస్:** మండలంలోని లద్దిగం చెరువులో ఇసుక రిచ్‌లో ఇసుక తీయకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు. గత రెండన్నర నెలనుండి ఇసుక తీస్తున్నారని, ఈ చెరువు ఆయకట్టు కింద దాదాపు ఏడుగ్రామాల రైతులు ఉన్నారని, చెరువు విస్తీర్ణం 780ఎకరాలు ఉందని,వ్యవసాయమే జీవనాధారంగా బతుకుచున్నామని, ఈ చెరువులో నాలుగురిచ్‌లు తీశారని, ఒక్కొక్క రిచ్ పదిమట్లు లోతు తీశారని, వచ్చిన వర్షపు నీరు మొత్తం



అందులోనే పోతున్నాయి. పొరపాటున అందులో పశువులు గాని

మిగతా 2లో



# చెత్తలో...
## చెత్తసేకరణ యంత్రాలు

**సంవత్సరాలు గడుస్తున్నా ఉపయోగంలోకి రాని యంత్రాలు**
**లక్షల రూపాయులు ప్రజాధనం వృథా?**
**వీటి గోడు.. పట్టించుకునే నాథుడెవరు..?**

**వానకు తడిసి.. ఎండకు ఎండి కార్యాలయాలవెనుక తుప్పుపడుతూ దర్శనమిస్తున్నాయి. 2019లోకేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతిగ్రామంలో పారిశుద్ధ్యం రూపుమాపి స్వచ్ఛభారత్‌గా తీర్చి దిద్దడానికి రూ.లక్షలు, కోట్లు వెచ్చించి ఎన్నో యంత్రాలను కొనుగోలు చేసి గ్రామపంచాయతీ స్థాయిని బట్టి యంత్రాలను కేటాయించి గ్రామాల్లో పంపిణీ చేశారు. కానీ నేటికీ పలు గ్రామపంచాయతీలోనే కాక మేజర్ పంచాయతీల్లో కూడా ఈ యంత్రాలను వాడకంలోకి తీసుకు రాకపోవడంతోనే ఈ యంత్రాలు తుప్పు పట్టి దర్శనమిస్తున్నాయి.**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన పెనుమూరులోని మహిళా మార్ట్ కార్యాలయం ఆవరణలో వానకు తడిసి ఎండకు ఎండుతూ చెత్త సేకరణ యంత్రాలు తుప్పుపట్టి దర్శనమిస్తున్నాయి. 2019లో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య పనులు రూపుమాపేందుకు స్వచ్ఛభారత్‌గా తీర్చిదిద్దడానికి లక్షలు కోట్ల రూపాయలను వెచ్చించి గ్రామపంచాయతీ స్థాయిని బట్టి ఆయా గ్రామాలకు చెత్త సేకరణ కేంద్రాలు పంపిణీ చేయడం జరిగింది. అయితే పలు గ్రామ

మిగతా 2లో

# చెత్తలో... చెత్త సేకరణ యంత్రాలు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీల్లో మేజర్ పంచాయతీల్లో ఈ యంత్రాలను నేటికి ఉపయోగానికి తీసుకురాలేదు. ప్రతి గ్రామంలో ఎస్ డబ్ల్యూ పిసి (చెత్త నుండి సంపద తయారీ కేంద్రం) ఏర్పాటు చేసి గ్రీన్ అంబాసిడర్ సిబ్బందితో చెత్తను సేకరించి చెత్తలో పొడి , తడి చెత్తను వేరు చేసి ఈ యంత్రాలు ద్వారా అక్కడి చేర్చాలి. ప్రతి గ్రామంలో గ్రీన్ అంబాసిడర్ లు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి వాటిలో తడి పొడి చెత్తను వేరు చేసి తయారీ కేంద్రం వద్దకు చేయడం జరుగుతుంది. దీని ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు అందించేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి చెత్త సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఉండేందుకు స్వచ్ఛ భారత్ పథకం కింద కోట్ల రూపాయలు వెచ్చించి చెత్త సేకరణ కై ఏర్పాటు చేసిన యంత్రాలు నేటికీ వానకు తడిసి పోయింది తప్పు పడుతూ ఉన్నాయి. అంటురోగాలు ప్రజలకు అంటువ్యాధులు ప్రబలి వ్యాధి బారిన పడకుండా ప్రజల జాగ్రత్త కోసం ప్రభుత్వాలు కోట్లు ఖర్చు పెడితే వాటి కార్యాచరణకు దాల్చడం లో పంచాయతీ కార్యదర్శులు, మండల అభివృద్ధి అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో ఈ యంత్రాలు మూలనపడి మ్రోగుతున్నాయి. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారులు ఈ అంశాలపై దృష్టి పెట్టి ఎక్కడ ఈ యంత్రాలు ఉపయోగం ఉన్నాయి అక్కడికి తరలించి వాటి ఉపయోగం తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో రైల్వే క్రాసింగ్ అండర్ గ్రౌండ్ మరమ్మత్తు పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 8.00 గంటల నుండి 10.30 గంటల వరకు గేట్ పుత్తూరు లోని రజక కాలనీ ఓల్డ్ మున్సిపల్ ఆఫీసు ఏరియా, పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్డు ఏఎంసీ కళ్యాణ మండపం వరకు, విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడి శంకరన్ ,అర్బన్ ఎఇ జై సాయి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం మొబైల్ యాప్

**చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ స్థాయిలో ప్రజలు, పార్టీ కార్యకర్తల



సమస్యలు తెలుసుకుని వాటి ని పరిష్కరించేందుకు ప్రత్యేక మొబైల్‌యాప్ ప్రవేశపెట్టను న్నామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 26వ తేదీ నుండి ప్రారంభం కానున్న పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంపై చిత్తూరు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు మండలాలు గ్రామాలుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో ఒక లక్ష మందితో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేయించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు సభ్యత్వ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కష్టించి పనిచేసే ప్రతి వ్యక్తికి తగిన బహుమతులు పదవులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పార్టీ పటిష్టతకు కృషి చేసే వారిని పార్టీ మరవదని తెలిపారు.సభ్యత్వ నమోదు పూర్తయిన వెంటనే చిత్తూరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను తయారు చేసి అందులో అందరి పేర్లు నమోదు చేయడం జరుగుతుందన్నారు ప్రజలు, కార్యకర్తల సమస్యలు మండల గ్రామ డివిజన్లోని సమస్యలను కూడా యాప్లో నమోదు చేయొచ్చని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు సమస్యల పరిష్కారాలు కూడా యాప్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు ఇది పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2025 సంవత్సరం నుండి 2029 సంవత్సరం వరకు చిత్తూరు నియోజకవర్గంలో అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చే విధంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మేయర్ అముద, అధికార ప్రతినిధి వెంకటిల సురేంద్ర కుమార్ పార్టీ, గుడిపాల, రూరల్ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, శశికర్ బాబు, సీనియర్ నాయకులు బాలాజి నాయుడు, వసంత కుమార్ పలువురు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరమేశ్వర మంగళం హైస్కూల్‌కు పోర్టబుల్ మైక్ వితరణ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పరమేశ్వర మంగళం హైస్కూల్‌కు రమాదేవి జ్ఞాపకార్థం ఆమె భర్త రామకృష్ణ పోర్టబుల్ మైక్ ను వితరణగా అందజేశారు. సోమవారం ఆర్ . రమాదేవి ఎస్ ఏ (పిఎస్) సంస్మరణ సభలో ఆమె భర్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు 10వేల 500 రూపాయలు విలువగల పోర్టబుల్ మైక్ ఆయన వితరణగా అందజేశారు. అలాగే గత సవత్సరం ఎస్ఎస్సి ఎక్సమ్ లో ఫస్ట్ మార్క్స్ సాధించిన డి.కీర్తన కు 2వేల రూపాయలు, సెకండ్ మార్క్స్ సాధించిన ఎం.మిత్రకు వెయ్యి రూపాయలు ప్రోత్సాహ బహుమతిగా అందజేశారు. అనంతరం బడిలోని పిల్లలందరికీ



స్వీట్స్, సావోరీ, అరటిపండు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి సోదరులు ఆర్.భాస్కర్ నాయుడు సోదరి ఆర్. ఉమాదేవి పాఠశాల హెచ్ఎం, టీచర్స్ పాల్గొన్నారు.

# రూ.300కోట్లు దోచిన ఇసుక మాఫియాపై సీబీఐ విచారణ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మనుషులు గాని పడితే అంతే పరిస్థితి, ఆయకట్టులో వరిమళ్ళు మొత్తం పొట్టకర్రపై అనగా గొలక స్టేజిలో ఉంది. ఇలాంటప్పుడే నీరు ఎక్కువ అవసరం ఉంటుంది.వర్షం పడితేనే నీరు లేకుంటే లేదు.ఒక్కొక్క ట్రాక్టర్ రెండువేలు,టిప్పర్ పద్నాలుగువేలు అమ్ముచున్నారు. ఈ విషయం పైన సోమవారం భారతీయ జనతా పార్టి నాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో వైకాపా నాయకులు ఇసుక రిచ్‌లు ఏర్పాటు చేసి దాదాపు 300కోట్లు దోచుకున్నారని, వాళ్ళు చేసిన అక్రమాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ఐతే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో తెలుగు దేశం నాయకులు కూడా గత వంద రోజులుగా దాదాపు యాబైకోట్లు దోచుకున్నారని, చెరువులో గల తుమ్మచెట్లను అమ్మివేశారని, కూటమి ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టి కూడా భాగస్వామ్యమేనని, అటువంటప్పుడు తప్పుచేసిన వాళ్ళను ప్రశ్నిస్తామన్నారు. అంతే కాకుండా ఈ ఇసుక మాఫియా వెనక గత ప్దభుత్వ నాయకులు ఉన్ననూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం, అధికార పక్షం నాయకులు



ఉన్ననూ వదిలే ప్రసక్తి లేదని, దీనిపైన సిబిఐ విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టి జిల్లా ఉపాధ్యక్షులుఅయూబ్ ఖాన్, యస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు నరసింహులు, పుంగనూరు మండలాధ్యక్షులు మఠం బాబు, కిషాన్ మోర్చా జిల్లా కన్వీనర్ గంధోడి ప్రవీణ్ కుమార్,చౌడేపల్లి అధ్యక్షులు కడియాల మనోహర్, నాయకులు రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలి : జేసీ శుభంబన్సల్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీని పరిశీలించి రీఓపెన్ కాకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అందిన ఫిర్యాదుల పరిష్కారం మరియు రీ ఓపెన్ చేసిన ఫిర్యాదులపై జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో జెసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా, క్వాలిటీతో సకాలంలో పరిష్కరించాలని, సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి అందిన సమస్యలు రిఓపెన్ అయితే సంబందిత శాఖల అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి ఆర్‌డిఓలు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. పిర్యాదు దారులు సంతృప్తి చెందేలా ఎండార్స్మెంట్ చేయాలని, మరల రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించాలన్నారు, పరిష్కరించలేని ఫిర్యాదులకు సంబంధించి ఏ కారణం చేత పరిష్కారం కాలేదనే విషయాన్ని అర్జీదారునికి స్పష్టంగా తెలియచేయాలన్నారు. అవసరమైతే అర్జీదారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా ఒకటికి, రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని, కిందిస్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమా ధానం ఇస్తే మళ్లీ రీ ఓపెన్ అవుతాయని దానికి సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పిజిఆర్ఎస్‌పై కిందిస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించేలా తగు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గ్రామ వార్డు సచివాలయ అధికారిణి సుశీల దేవి, హౌసింగ్ పి.డి, సిపిఓ వెంకటేశ్వర్లు,సాంఘిక సంక్షేమ,సాధికారత అధికారి చిన్నయ్య, తదితర జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పకడ్బందీ చర్యలు

**17 ద్విచక్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉదేశంతో జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ట్రాఫిక్ నియంత్రణ కోసం తిరుపతి నగరంలో ఇప్పటికే విధులలో ఉన్న 17 ద్విచక్ర వాహనాలకు అదనంగా సిస్టం, సైరన్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, ఫ్లాష్ లైట్, బ్రీత్ అనలైజర్ వంటి పరికరాలు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన వాటిని సోమవారం నాడు తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, వారు జెండా ఊపి పునఃప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ వాహనాలన్నీ తిరుపతి ట్రాఫిక్ నియంత్రణ కోసం విధులలో ఉన్నాయని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునికంగా తీర్చిదిద్ది, పునః ప్రారంభించామన్నారు. తిరుపతి నగరాన్ని ఏడు సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్కు ఈ వాహనాలను ట్రాఫిక్ పోలీసులను కేటాయించడం జరిగింది. వారు నిరంతరం తిరుగుతూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వాహనాల ఫోటోలను కమాండ్ కంట్రోల్ రూమ్ కి పంపించి, జరిమానాలు విధించేటట్లు చేస్తారన్నారు. తిరుపతి నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు ఏర్పాటు చేసిన వన్–వేలు, ఫుట్ పాత్ ఆక్రమణలు, రాంగ్ పార్కింగ్‌లు వీటిపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తాయి. ప్రజల్లో పూర్తిస్థాయి చైతన్యం కల్పిస్తూ తిరుపతికి వచ్చే యాత్రికులకు, స్థానికులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటమే లక్ష్యంగా పనిచేస్తారన్నారు. ఈ వాహనాలన్నిటికీ కూడా %ఉూ% సిస్టం పెట్టి పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి వారి కదలికలపై కూడా నిరంతరం ఉన్నత అధికారులు నిఘా ఉంచడం జరుగుతుంది. అలాగే ఏదైనా అనుకోని ఘటనలు సంభవించినప్పుడు వారిని కంట్రోల్ రూమ్ ద్వారా అప్రమత్తం చేసి ప్రజలకు మంచి సేవలు అందిస్తామన్నారు.

ప్రజల్లో చైతన్యం ద్వారా రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గుతాయి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కూడా వీరు నిఘా పెడతారు. అవసరమైన సమయంలో బ్రీత్ అనలైజర్ ద్వారా టెస్టులు నిర్వహించి, కోర్టులో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని, ఈ వ్యవస్థ ఏర్పాటు చేసి, నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, శ్రీనివాసరావు సాయుధ దళం, ఎస్బి డిఎస్పి గిరిధర, తిరుపతి ట్రాఫిక్ సిఐ లు రవీంద్ర, సంజీవ్ కుమార్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమనీయం శ్రీకాళహస్తీశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవం దేవస్థానం వేద పండితులు స్వామి అమ్మవాళ్ళ కళ్యాణోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** శెవయ్ కాలువ, బ్రాహ్మణ కాలువ రెవెన్యూ గ్రామాలలో రి సర్వే పూర్తి చేయమని ఈనెల 24, 25వ తేదీలలో నిర్వహించే గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటరమణ కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శెవయ్ కాలువలో 24వ తేదీ బ్రాహ్మణ కాలువలో 25వ తేదీ గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ గ్రామ సభలకు రీ సర్వే డిటి అమృత, డిప్యూటీ తహసీల్దార్ అన్వర్ భాష, ఆర్ఐ కృష్ణమ్మ, మండల సర్వేయరు రమేష్ బాబు కమ్యూనిటీ సర్వేయరు మనీ, వీఆర్వోలు పాల్గొన్నారు. ప్రజలు తమ అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా గ్రామసభలలో తెలియజేసి సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో ఎమ్మెల్సీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా చంద్రబాబు, జనసేన నాయకులు. వీర మహిళలు ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీకాళహస్తి కలంకారీ దుస్సాలువతో సత్కరించి. స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్న కె.ధర్మప్రసాద్‌పై సూళ్లూరుపేట ఎస్ఐ బ్రహ్మనాయుడు దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలపై సోమవారం కోర్టు ఆవరణంలో సూళ్లూరుపేట న్యాయవాదుల సంఘం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సూళ్లూరుపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీరాముల యాదవ్ మాట్లాడుతూ ఈనెల 18న సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో సివిల్ వివాదంపై వివరణ ఇవ్వడానికి పిలిపించి న్యాయవాది ధర్మప్రసాద్ ఇచ్చిన వివరణతో ఎస్ఐ బ్రహ్మనాయుడు సంతృప్తి చెందకపోవడంతో కక్షిదారుల సమక్షంలో అవమానకర పదజాలంతో దుర్భాషలాడి అంతే కాకుండా న్యాయవాది వృత్తిని కించపరిచే విధంగా మాట్లాడారన్నారు. ఇలాంటి ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల సంఘం జిల్లా పోలీస్ అధికారి పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. అంతే 22న కోర్టు విధులను బహిష్కరించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాలకు అనుమతి ఇవ్వండి

**చీఫ్ ఇంజనీర్‌కు ఏపిఇసిఇయు-3045 వినతి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కడప జోన్‌లోని చిత్తూరు, అనంతపురం జిల్లాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే భర్తీ చేయడానికి అనుమతి ఇవ్వాలని కడప జోన్ చీఫ్ ఇంజనీర్‌కు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ఎంప్లాయిస్ యూనియన్ (ఏపిఇసి ఇయు-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం చీఫ్ ఇంజనీర్‌ను ఆయన చాంబర్‌లో యూనియన్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సుధాకర్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు దూరప్రాంతాలకు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. వారికి నూతన సబ్ స్టేషన్‌లో అలాగే ఖాళీగా ఉన్న సబ్ స్టేషన్లలో బదిలీకి అనుమతి ఇవ్వాలని కోరారు. జోన్ పరిధిలో స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులు విద్యార్హత ఉన్న ఖాళీగా ఉన్నత పోస్టులకు వారిని బదిలీ చేయాలని, అదేవిధంగా సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మరణించినటువంటి కార్మికుడు పని ప్రదేశాల్లో మూడుతో విధులు నిర్వహిస్తున్నారు. పని భారం కారణంగా వారు ఒత్తిడికి గురవుతున్నారు. కావున వెంటనే పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి గ్రీవెన్స్ డే ప్రతి జిల్లాలోనూ నిర్వహించాలని ఆయన తెలిపారు. దీనికి స్పందించిన చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సెలవు దినాల్లో సైతం కార్మికుల యొక్క బాధను తెలియజేయడానికి అవకాశం ఇచ్చినటువంటి చీఫ్ ఇంజనీర్ (కడప)కు రాష్ట్ర కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని సుధాకర్ తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు కడప జిల్లా అధ్యక్షుడు సుబ్బా రాయుడు, ప్రతాప్, మదన్‌కుమార్, శామీర్ భాష, హరిరాయల్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## బాబు హయాంలో పల్లెలకు మహర్దశ : నెలవల

**1.40 కోట్లతో సీసీ రోడ్లు అభివృద్ధికి శంకుస్థాపన**
**ఐదేళ్లపాటు కనీస వసతులు నోచుకోని పల్లెలకు మహర్దశ**
**పల్లె పండుగలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో పల్లెలకు మహార్దశ పదుతుందని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయ్‌శ్రీ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పంచాయతీ అభివృద్దే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లెపండుగ పంచాయతీ వారతోత్సవాలు ఆంధ్ర రాష్ట్ర మంతటా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని చెంబేడు, చెన్నప్పనాయుడు పేట, శిరసనంబేడు పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే విజయ్‌శ్రీ చెంబేడులో రూ.10లక్షలు చెన్నప్పనాయుడుపేటలో రూ.8 లక్షలు శిరసనంబేడులో రూ.10లక్షలు సీసీరోడ్ల అభివృద్ధి పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్‌శ్రీ మాట్లాడుతూ సీయం చంద్రబాబు పాలనలో పల్లెల్లో పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో అన్ని గ్రామాలలో పల్లెపండుగ కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నరన్నారు. రాబోయే రోజుల్లో రాష్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటి నుండి ప్రణాళికలు సిద్ధం చేసారన్నారు.సీయం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరెన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీయం చంద్రబాబుకే సాధ్యమన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రము అభివృద్ధికి నోచుకోలేక అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయాన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించి జీవం పోశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమీలరాణి,తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మల్లాం,తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లి రెడ్డి, మస్తాన్ రెడ్డి దామెర ప్రసాద్‌నాయుడు, సిద్దలయ్య నాయుడు, మురళి నాయుడు, వట్టికుండల శేఖర్ నాయుడు, తాళ్ల యుగంధర్‌గౌడ్, పాలచురు నరేంద్ర యాదవ్, రమణయ్య, సుబ్రహ్మణ్యం, దామతోటి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నాయకులు కేశవ రెడ్డి, తాళ్ల రెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చిరుత పులి మృతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సోమల మండలం ఆవులపల్లి సెక్షన్ రాంపల్లి బీటులో చిరుతపులి మరణించింది. అవులపల్లె రిజర్వు అడవి నందు చెరువుకోన ప్రదేశంలో చిరుత పులి సుమారు 10 నుండి 12 మీటర్లు లోతు ఇరుకైన వంకలోపడి మరణించి వున్న చిరుత కళేబరాన్ని పుంగనూరు అటవీ అధికారులు గుర్తించి ఈవిషయంపై ఉన్నతాధికారులకు తెలిపారు. వారి ఆదేశాల మేరకు జిల్లా అటవీ శాఖ అధికారి, పుంగనూరు అటవీ రేంజి సిబ్బంది, గట్టువారిపల్లి గ్రామ పెద్దలు, విఎస్ఎస్ సభ్యులు, స్థానిక వీఆర్వో సమక్షంలో సోమల మండల పశు వైద్యులు, జూపార్క్, తిరుపతి, పశువైద్య సిబ్బంది కలసి చనిపోయిన చిరుత కళేబరానికి పోస్టుమార్టం జరిపి అందులో ఉన్న ప్రధానమైన అవయములను సేకరించి ఫోరెన్సి ల్యాబ్‌కు పంపించారు. కళేబరాన్ని అక్కడే దహనం చేశారు. ఇందులో ప్రాథమిక విచారణలో తెలియడం ఏమనగా చిరుత లోయలోపడి తలకు గాయమై మరణించినట్లు నిర్ధారించామన్నారుతదుపరి పోస్ట్ మార్టం రిపోర్టు అందిన తరువాత పూర్తి విషయాలు తెలుపుతామన్నారు. దీనిపై తదుపరి విచారణ జరుపుతున్నట్లు జిల్లా అటవీ శ్ఞాధికారి చిత్తూరు ఎస్ భరణి తెలిపారు ఈ కార్యక్రమంలో పుంగనూరు ఎఫ్ఆర్ఓ జి.శ్రీరాములు, ఇంద్రాణ అవులపల్లి, ఎఫ్‌బిఓ షాజహాన్, మహేష్, స్థానిక పశువైద్య అధికారులు శ్రీనివాస నాయుడు, చందన ప్రియ, వీఆర్వో,శివకుమార్, విఎస్ఎస్ సభ్యులు రమణ, గురుస్వామి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## కామిరెడ్డి ఇంటిపై దాడి దురదృష్టకరం : కాకాణి

**అక్రమ మద్యం సాగిస్తే వైసీపీ ఊరుకోదు**
**సిండికేట్‌కి ఒప్పుకోకపోతే దాడులు చేస్తారాంటూ ఆగ్రహం**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన వైస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా స్థాయి నాయకులు, మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఇంటిపై అధికార పార్టీ నాయకులు చేసిన దాడి దురదృష్టకరమని ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నివాసంపై ఆదివారం రాత్రి జరిగిన దాడిని ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డితో కలిసి చిల్లకూరు గ్రామంలోని ఆయన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విధ్వంసాలు, దాడులు, బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్‌లు నిత్యకృత్యంగా మారిపోయాయని విమర్శించారు. ఒక జిల్లా స్థాయి నాయకుడి ఇంటికే తాళాలు వేసే పరిస్థితి నెలకొంటే సాదారణమైన ప్రజలు,నాయకులు పరిస్థితి ఎంత అధ్వాన్నంగా మారిందో ఇదో ఉదాహరణ అని అన్నారు. కూటమి నాయకులు చెప్పినట్టు వినక పోతే ధౌర్జన్యాలు, దాడులకు బెదిరింపులకు గురి చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులపై దాడులకు తెగబడితే తీవ్రంగా ప్రతిఘటించేందుకు తాము సిద్దం అవుతామన్నారు.మద్యం పాలసీ తీసుకువచ్చిన విధానంలోనే సీయం చంద్రబాబునాయుడు దోపిడి అర్థమవుతుందన్నారు.మద్యం సిండికేట్ కి ఒప్పుకోకపోతే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు.సత్యనారాయణ రెడ్డి ఇంటిపై దాడికి దిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఎంత దూరమైనా వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల మండల పరిషత్ అధ్యక్షులు పొలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ నాయకులు మద్దాల సోమశేఖర్ రెడ్డి,కామిరెడ్డి రాజా రెడ్డి, ఎల్లు మోహన్, మండల వైస్సార్‌సీపీ ఎస్.సీ సె.ల్ అధ్యక్షులు చుట్టు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అమరవీరుల దినోత్సవం

## - నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ



**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసు వారు చేసిన విశేష సేవలను ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ, జిల్లా పోలీస్ పెరేడ్ మైదానం నందు ఉన్న పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఉదయం స్మృతి పెరేడ్‌ను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పోలీసులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్. హాజరయ్యి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్. పోలీస్ అమరవీరుల గురించి మాట్లాడుతూ పోలీసు అమరవీరులు తమ విధి నిర్వహణలో జరిపిన త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా పరిగణిస్తున్నాము. దేశ భద్రత కోసం పగలనక, రాత్రనక, శాంతి భద్రతల విధినిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది తమ యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు చేసిన ప్రాణత్యాగాలను, వారి యొక్క విశిష్ట సేవలను ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న స్మరించుకొనుట మనందరి కర్తవ్యమన్నారు. భారత్-చైనా సరిహద్దుల్లోని Akchai Chin ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ ( Hot Springs ) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భుబాగాలైన లడఖ్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబర్ 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం Hot Springs ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో 10 మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. Hot Springs అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచి నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ గా ఉందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసులు దేశంలో 21-10-2023 నుండి 20-10-2024 నాటికీ 216 మంది, మన రాష్ట్రంలో ఇద్దరు పోలీసులు వీరమరణం పొందారు. వీరితోపాటు మన జిల్లాలో విధి నిర్వహణలో 08 మంది పోలీసు సిబ్బంది అశువులు బాసారన్నారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమమే లక్ష్యంగా తీసుకొని కార్యాచరణ దిశగా ముందుకు వెళ్ళుతున్నాము. పోలీస్ అమర వీరుల స్మృతి దినంనకు హాజరైన అవకాశాన్ని తాను గౌరముగా భావిస్తున్నానన్నారు. పోలీస్ విధులలో ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని మిక్కిలి సంతృప్తి కరమైన మరియు సేవా పూరితమైన విధులను నిర్వహిస్తున్న జిల్లా పోలీస్



అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. పోలీస్ అమరవీరులకు జోహార్లు అంటూ జిల్లా ఎస్పి కొనియాడారు. ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్., మాట్లాడుతూ ప్రపంచమంతటా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా.. కుటుంబంతో జరుపుకునే పండుగకు కూడా అందుబాటులో లేకుండా.. ప్రజల కోసం జీవించి ప్రాణాలను పణంగా పెట్టి మరణిస్తున్న పోలీసులకు వారి త్యాగాన్ని గుర్తించి, మనం ప్రతి ఏటా అక్టోబర్ 21 న పోలీసుల అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. . అదనపు ఎస్పీ పరిపాలన వెంకట్రావు దేశవ్యాప్తంగా అమరులైన 216 మంది పోలీసుల పేర్లను చదువుతూ వారిని స్మరిస్తూ, ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, అశువులు బాసిన పోలీస్ కుటుంబ సభ్యులతో సహా అందరూ అమర వీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించి, రెండు నిముషాల మౌనం పాటించారు. అనంతరం జిల్లాలో అమరులైన పోలీసు అధికారులు, సిబ్బంది అయిన ఎస్సై రెడ్డి నాయక్, ఏఎస్ఐ యువరాజులు నాయుడు, హెడ్ కానిస్టేబుళ్లు చలపతి రాజు, ఇలియాస్, శ్రీధర్ బాబు, నాగరాజ, కానిస్టేబుళు విద్యా సాగర్, అనిల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి పరామర్శించి, ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. జిల్లా ఎస్పీ సదరు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ "మీకు ఏ సమస్య వచ్చినా తమ వద్దకు రావచ్చునని, అమరులైన పోలీసు వారు పోలీస్ శాఖకు చేసిన సేవలను ఎన్నటికీ మర్చిపోమని, వారు విధి నిర్వహణలో చేసిన ఆదర్శప్రాయమైన సేవలను గుర్తు చేసుకుంటూ మరొక్కసారి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి" తెలుపుతూ జిల్లా ఎస్పీ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకటరావు, శాంతిభద్రత రవి మనోహర చారి, తిరుమల రామకృష్ణ, సాయుధ దళం శ్రీనివాసరావు, డీఎస్పీలు గిరిధర ఎస్బి, వెంకటనారాయణ తిరుపతి, ప్రసాద్ చంద్రగిరి, రేణిగుంట, రామక్రిష్ణాచారి తిరుపతి ట్రాఫిక్, రవీంద్రారెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, చిరంజీవి ఏఆర్, జిల్లాలోని సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు పాల్గొని అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.

## వారపు సంత ఆవరణలో ఉచిత వైద్య శిబిరం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం రాజా కుమార్ స్వామి రాజా వారపు సంత ఆవరణంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఆర్ శ్రీ రాముల నాయుడు ఏడో వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు ఈ వైద్య శిబిరంలో జేపీ డెంటల్ హాస్పిటల్ జయప్రసాద్, జ్యోతిర్మయె, సూర్య స్కిన్, హేరె ఆసుపత్రి, తేజవతి, ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరుగుతున్నది. ఈ శిబిరానికి అత్యధిక రోగులు వైద్య శిబిరం చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులు లతా బాలాజీ ప్రభుత్వ ప్రకటన తెలుపుతారు. ఈ వైద్య శిబిరా హాజరైన వారందరికీ ఉచిత భోజన సౌకర్యం మరియు రోగులందరికీ మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు.




## ప్రజా సమస్యలు పరిష్కారమే నా ముందున్న ప్రథమ కర్తవ్యం

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించడమే నా ముందున్న ప్రథమ కర్తవ్యం అని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. సోమవారం తొట్టంబేడు మండలం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. తొట్టంబేడు మండలం నుండి పెద్ద మొత్తంలో అర్జీలు రావడం జరిగింది. ప్రధానంగా రెవెన్యూ. అక్రమ పోలీస్ కేసులు. భూములు కబ్జాలు. కరెంటు సమస్యలు. వృద్ధాప్య పెన్షన్లు ప్రజలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రతి అర్జీకి ఒక టైం ఫిక్స్ చేసి పరిష్కారం చేయమని ఆదేశాలు ఇచ్చారు. ప్రజా దర్బార్ నిర్వహణకు స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## పల్లె పండగతో గ్రామాలకు మహర్దశ : ఎమ్మెల్యే నెలవల

**ఓజిలి, మేజర్ న్యూస్:** పల్లె పండగతో పల్లెలకు మహర్దశ రానుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మండలంలోని పున్నేపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమపై పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఏ గ్రామంలో ఏ పనులు అవసరమో వాటిని పూర్తి చేసేందుకు అందుకు తగ్గ నిధులు విడుదల చేశామన్నారు. మంచి పాలన అందించడమే లక్ష్యమని, అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి వారం రోజుల పాటు నిర్వహించనున్న పల్లె పండగ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సిసిరోడ్లు, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్దఎత్తున అన్ని గ్రామాల్లో నిర్మిస్తామన్నారు. ఉపాధి నిధులతో నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివద్ధి పనులు చేస్తామన్నారు. మంచి కార్యక్రమాన్ని రూపుదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,ఏపీఓ ఉషారాణి,మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్





ఖలీల్ భాషా, గిద్దలూరు భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, మండల యువత అధ్యక్షులు కొప్పల ముని రాజా, షేక్ కరీముల్లా, కొప్పల ప్రసాద్, సిహెచ్ అశోక్ , టి ఏ భార్గవి,కోటేశ్వరరావు,మండల అధికారులు ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీతోనే అభివృద్ధికి అడుగులు :** గ్రామాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ పల్లెపండుగ కార్యక్రమం ద్వారా సీసీరోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని, కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ ప్రారంభమవుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ అధ్యక్షతన సోమవారం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా నెమల్లపూడి మండల యువత అధ్యక్షులు కొప్పల ముని రాజా,కర్ర బల్లవోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నారాయణరెడ్డి, గిద్దలూరు భాస్కర్ రెడ్డి, ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీఓ ఉషారాణి,మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, గిద్దలూరు భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, మండల యువత అధ్యక్షులు కొప్పల ముని రాజా, షేక్ కరీముల్లా, కొప్పల ప్రసాద్, సిహెచ్ అశోక్ , టి ఏ భార్గవి,కోటేశ్వరరావు,మండల అధికారులు ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ

- యాత్రికులు వాహనాలు సాఫీగా, సురక్షితంగా వెళ్లేందుకు, తిరుమలలో అధునాతన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ అమలు
-భక్తులకు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా నియంత్రించడమే లక్ష్యంగా 12 ద్విచక్ర వాహనాలను ఆధునికీకరించి పునః ప్రారంభం
- తిరుమలను 5 జోన్లుగా విభజించి, ప్రతి జోన్లో ట్రాఫిక్ మొబైల్ లను నియమించి ట్రాఫిక్ నియంత్రణ సమీకృత వ్యవస్థను తీసుకువస్తాం
- టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఐఆర్ఎస్
- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ యాత్రికులు, వాహనాలు సాఫీగా మరియు సురక్షితంగా వెళ్లేందుకు, తిరుమలలో అధునాతన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ అమలు తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ ధ్యేయంగా చేసుకుని, క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఆధునికీకరించబడిన 12 ద్విచక్ర వాహనాలను ఈరోజు తిరుమల సీఆర్ఓ కార్యాలయం వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి , జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జెండా ఊపి, ప్రారంభించారు. ఈ సందర్భంగా టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ తిరుమలలో భక్తులకు ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకూడదనే ముఖ్య ఉద్దేశంతో తక్షణ చర్యలలో భాగంగా ఈరోజు అధునాతన సాంకేతిక పరికరాలు అమర్చిన 12 ట్రాఫిక్ ద్విచక్ర వాహనాలను ప్రారంభించాము. నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలలో భక్తుల వాహనాలను పార్క్ చేయిస్తే ట్రాఫిక్ సమస్య ఏర్పడదని, ఈ ప్రణాళికను జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో తిరుమల ట్రాఫిక్ పోలీసు వారు అమలు చేస్తారన్నారు. తిరుమల ట్రాఫిక్ సమస్యపై అధ్యయనం చేయుటకు పోలీసు, టిటిడి విజిలెన్స్ అధికారులు నిపుణులతో కూడిన కమిటీని ఇదివరకే ఏర్పాటు చేయడం జరిగింది వారు ప్రతిపాదించిన స్వల్పకాలిక ప్రణాళికలో భాగంగా ఈరోజు ఈ వాహనాలను ప్రారంభించామని, త్వరలో దీర్ఘకాలిక ప్రణాళికను నివేదిస్తారని, నివేదిక మేరకు పోలీసు, టీటీడీ విజిలెన్స్ మరియు ఇతర శాఖల భాగస్వామ్యంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సమీకృత వ్యవస్థను తిరుమలలో ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వాహనాల ఫోటోలు తీసి, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా జరిమానాలు విధించేటట్లు పనిచేస్తారు. పోలీస్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణలో వీరు విధులు నిర్వహిస్తారన్నారు. తిరుమలలో ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి తప్పించుకొని వెళ్లినా కూడా వారికి అలిపిరి చెక్ పాయింట్ వద్ద జరిమానా విధించే విధంగా రాబోయే రోజులలో పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పి విజయ శేఖర్, సిఐలు హరిప్రసాద్ తిరుమల ట్రాఫిక్, విజయ్ కుమార్ తిరుమల వన్ టౌన్, శ్రీరాముడు తిరుమల టు టౌన్, ఎస్సైలు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదమరి - గుడియాత్తం రోడ్డు విషయంపై రాజీపడే ప్రశక్తే లేదు

- ప్రజలకు నేను ఇచ్చిన మాట ప్రకారం యాదమరి
-గుడియాత్తం రోడ్డు వేసి తీరుతా
- పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం యాదమరి - గుడియాత్తం రోడ్డును పూర్తి చేసి తీరుతానని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు హామీ ఇచ్చారు. సోమవారం పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలంలో పర్యటించి పల్లె పండుగ వారోత్సవాలకు లిపూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ . కలికిరి మురళీమోహన్ . ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పల్లె పండుగ వారోత్సవాలకు విచ్చేసిన ఆయనకు మండల నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని 155 కమ్మపల్లె, పత్రపల్లె, కృష్ణంపల్లె నడుమూరు, 184 - గొల్లపల్లె, బుడితరెడ్డిపల్లె, కొత్తపల్లి గ్రామాల్లో 43 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూమి పూజ చేశారు. గ్రామ గ్రామాన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతి పల్లెలో పండుగ వాతావరణం ఉండాలనే ఆలోచనతో గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, శ్మశానంకు దారులు, శ్మశన స్థలాలు వంటి ప్రజలకు అత్యవసరమైనవి, నిత్యవసరమైనవి ప్రజల జీవన ప్రమాణాలకు ముడిపడిన అనేక సమస్యలు పరిష్కరించేందుకు కంకణబద్ధమై పని చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వేంటనే ఫించన్ పెంపుతో పాటుగా, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగిందన్నారు. తాను శాసనసభ్యులుగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన వేంటనే ఆర్ అండ్ బి శాఖ మంత్రిని కలిసి యాదమరి - గుడియాత్తం రోడ్డుకు అవసరం అయ్యే ప్రతిపాదనను ఇవ్వడం జరిగిందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం యాదమరి - గుడియాత్తం రోడ్డు విషయంపై రాజీపడే ప్రశక్తే లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు యాదమరి ప్రజలకు తాను ఇచ్చిన హామీని నేరవేర్చి తీరుతానని తెలిపారు. యాదమరి పంచాయతీలో 26 గ్రామాలు ఉంటే అందులో ప్రతి పంచాయతీకి సీసీ రోడ్లు, గోకులం షెడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పూతలపట్టు నియోజకవర్గంకు మొత్తం 10కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తే, యాదమరి మండలంకు మొదటి దశలో సీసీ రోడ్లకు గానూ 2 కోట్ల 6 లక్షలు రూపాయలు, 69 గోకులం షెడ్లకు గానూ కోటి 30 లక్షల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా యాదమరి రోడ్డుకు సంబంధించి దాదాపు 15 కోట్ల రూపాయలు ప్రతిపాదన పెట్టామని త్వరలోనే యాదమరి - గుడియాత్తం రోడ్డు పనులు ప్రారంభిస్తామని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ . తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికార డాక్టర్ బి.సుబ్రహ్మణ్యం నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, జిల్లా అధికార ప్రతినిధి అమరనాథ్ నాయుడు, చిత్తూరు జిల్లా పార్లమెంటు కార్యదర్శి హేమగిరి చిట్టి, మండల మహిళ అధ్యక్షురాలు చిత్రా నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపి గౌడ్, భూమిరెడ్డిపల్లె సర్పంచ్ హేమయ్య నాయుడు, ఓటేరుపల్లె సర్పంచ్ భగవతి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణీ ప్రకాష్, తెలుగు యువత అధ్యక్షులు గుణశేఖర్, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గోన్నారు.

# తిరుపతి- నాయుడు పేట హైవే రోడ్డు మార్గంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** నాయుడుపేట తిరుపతి మార్గంలో హైవే మెగా సంస్థ ఆరు లైన్ల రోడ్డు మార్గంలో గ్రామలు సమీపంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు. సంబందించిన గ్రామాలు ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా హైవే నుంచి. నారాయణపురం. ఊరందూరు. ఏపీ టూరిజం సర్కిల్లో హైవే రోడ్లుకు అనుసంధానంగా గ్రామలు రోడ్డుకు మరో రహదారులను ఏర్పాటు చేశారు. ఈ మార్గం గుండా తిరుపతికి వెళ్లాలన్న తిరుపతి నుంచి వచ్చేవారు మరో రోడ్డుకి మారాలి అన్న సమాచార సూచిక బోర్డులు లేకపోవడంతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ అధికారులు. మెగా సంస్థ సిబ్బంది పూర్తయిన రోడ్డు మార్గాల్లో గ్రామలు సమీపంలో గ్రామలు పేర్లుతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల

**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** మండలం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజలు నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపి వాటిని త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజల వద్దకే వచ్చి వారి సమస్య తెలుసుకొని పరిష్కరించే దిశగా నేను ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు. నాయకులు అధికారులు. ప్రజలు పాల్గొన్నారు.



# సకాలంలో పీజీ ఆర్ఎస్ వినతుల పరిష్కారం

- సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని సహాయ కమీషనర్ ఎ.ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా అందే వినతులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలని, పూర్తిస్థాయి విచారణ నివేదికలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

-మెప్మా సీఎం పెంచలయ్య

**గూడూరు, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా పొదుపు మహిళలకు అనేక పథకాలతో చేయూతనందిస్తున్నాయని మెప్మా సిఎం పెంచలయ్య తెలిపారు. సోమవారం గూడూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మెప్మా కార్యాలయంలో అర్బన్ మార్కెట్ ను ఏర్పాటు చేశారు. మార్కెట్లో పొదుపు సంఘ సభ్యులు చీరలు, ఆహా ఐటమ్స్, నాణ్యత గల వస్తువులను ఏర్పాటు చేసి అమ్మకాల సాగించారు. ఈ సందర్భంగా మెప్మా సి ఎం ఎం పెంచలయ్య మాట్లాడుతూ పొదుపు మహిళలకు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో ఆర్థికంగా ఎదుగుదల సాగించేందుకు స్వయంగా వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందే విధంగా కృషి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఓ చందన, ఓఎన్‌డిసిడి ఆర్‌పి శీను, టిఎల్ఎఫ్ 1,2 ఓబిలు, ఆర్పీలు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థులు జిరాక్స్ మిషన్ వితరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి ప్రకాశం పంతులు మున్సిపల్ హై స్కూల్‌కి 1981-82 పదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు జిరాక్స్ మిషన్, కుర్చీలు వితరణగా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కు 40 వేల విలువ గల జిరాక్స్ మిషన్, కుర్చీలు అందజేశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బెల్లంకొండ రమణ, సూరి, జనార్దన్ రెడ్డి, సి.వెంకటేష్, శంకర్, దొడ్డ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయలు, డి.ర్.కె.రెడ్డి మిత్రులు పాల్గొన్నారు.

## పాఠశాలకు భవన వసతి కల్పించాలి

**- కలెక్టర్‌కు వినతి**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు భవన వసతిని కల్పించాలని రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. మండలంలోని పచ్చికాపలం పంచాయతీ ఎర్రగుంటపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు భవన వసతి లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, నూతన భవన వసతిని కల్పించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో క్లస్టర్ ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి, ఇనాం కొత్తూరు బూత్ కన్వీనర్ ధర్మారెడ్డిలు ఉన్నారు.

## గ్రామాల్లో ముగిసిన పల్లె పండుగ



**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండలంలో పల్లె పండుగ ముగింపు కార్యక్రమం సోమవారంతో కుప్పం మండలం జరుగు కృష్ణదాసనపల్లి గుడ్డనాయనపల్లి పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారుజ కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంచార్జి మహేంద్ర మాట్లాడుతూ అబివృద్ధి బాట పట్టించడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల అధికారులు, కూటమి నాయకులతో కలసి ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్ట ఉన్నట్టు తెలిపారు.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ ఎం గిరిజ ఫీల్డ్ అసిస్టెంట్లు సరిత తాయప్ప లక్ష్మీపతి క్లస్టర్ ఇంచార్జిలు పంచాయతీ పార్టీ అధ్యక్షులు కుమార్ జనార్ధన్ భూతి ఇంచార్జ్ రమేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామ సభలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో రీసర్వే చేసిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు గుడిపాల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో తప్పొప్పులను సరిదిద్దడానికి రైతుల నుండి అర్జీలు స్వీకరించబడుతుందని తెలిపారు. రైతులు తమ సమస్యలను గ్రామ సభలో తెలపవచ్చన్నారు.దీనిపై ముందస్తు దండోరా ద్వారా గ్రామసభ నిర్వహించి, రైతుల అనుమానాలు నివృత్తి చేస్తామన్నారు.మండలంలో ముట్టుకూరు పల్లి, పాపసముద్రం, వసంతాపురం,డిబి పల్లి, క్రిష్ణజిమ్మాపురం ,బందార్లపల్లి, పశుమంద, చిత్తపార, నంగమంగళం, మరకాలకుప్పం, మొగరాలపల్లి, కుప్పిగానిపల్లి, లక్ష్మాంబ పురం, మొత్తం 13 రెవెన్యూ గ్రామాల్లో గ్రామ సభలు ఈనెల 22 నుండి నవంబర్ 13వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలగింపు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కేవిబి పేట పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వర్షాల కు ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలన్నింటిని సేవా భావంతో తొలగించే కార్యక్రమంలో శ్రీకారం చుట్టిన గ్రామ యువత జగదీష్. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 26 నుంచి నిర్వహించే సభ్యత నమోదు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం సుగుణమ్మ నివాసంలో ప్రారంభించి మాట్లాడారు. వంద రూపాయలు కట్టి సభ్యత్వ నమోదు చేసుకుంటే గతంలో రెండు లక్షలు వరకు ప్రమాద బీమా లభించదని, ఇప్పుడు దానిని ఐదు లక్షల కు పెంచాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలు చనిపోయిన ఎడల వారికి పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శాశ్వత సభ్యత్వాన్ని ప్రవేశ పెడుతూ దానిని లక్ష రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు తాము ఉన్నచోట నుంచి మొబైల్, కంప్యూటర్, ట్యాబ్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చున్నారు. వాట్సప్ టెలిగ్రామ్ ద్వారా కొత్త సభ్యత్వం తీసుకోవచ్చని, పాత సభ్యత్వం రెన్యువల్ చేసుకోవచ్చని, కార్యకర్తల సంక్షేమం కోసం ప్రమాద బీమా 5113 మందికి 102 కోట్ల 26 లక్షలు రూపాయలు, సహజ మరణం ఇతర సమస్యలకు 4874 మందికి 18 కోట్లు, విద్యార్థుల చదువు కోసం వెయ్యన్ని 1670 మందికి రెండు కోట్ల 35



లక్షలు, విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు సాయం 180 మంది, ఎన్టీఆర్ ఇతర విద్యాసంస్థల ద్వారా 4732 ముందుకి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. లీడర్ క్యాడర్ ఎంపవర్మెంట్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధి, ఊట్ల సురేందర్ నాయుడు, కార్పొరేటర్ ఆర్చి మునికృష్ణ, టిడిపి రాష్ట్ర నేత బుల్లెట్ రమణ, రుద్రకోటి సదాశివం, మన్యం శ్రీనివాసులు, కుమరిమ్మ, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు అన్ని అనుబంధం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంబాబిషేక వేడుకలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రావులపాడు గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పట ప్రతిష్ట కుంబాబిషేక వేడుకలు గత నాలుగు రోజుల నుండి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా వెంకటేశ్వర స్వామి వారికీ మహా గణపతి



పూజ,స్వస్తి వాచకము,రక్షా బందనము,కలిశ ప్రతిష్ట మంగళ వాయిద్యములతో వేదమంత్రాల నడుమ పురోహితులు స్వామి వారికి పలు రకములైన ప్రత్యేక పూజలు చేశారు.సోమవారం నాడు ఉదయం 9 గంటల నుండి 10 గంటల మధ్య రోహిణి నక్షత్ర యుక్త పుష్కరాంశ నందు వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పటానికి ప్రతిష్ట చేశారు.అనంతరం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

**- ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటన్నిటినీ పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి అందజేసి సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి అక్బర్, రవి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస మౌలిక వసతులు



లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. కనీసం తాగడానికి నీళు ్ళ లేక చంద్రగిరి ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లాబ్స్ లేక ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యశించలేక అవస్థలు పడుతున్నారన్నారు. క్రీడలో నిర్వహించక విద్యార్థులు మానసిక ఆనందానికి దూరమవుతున్నారని, అలాగే తిరుపతి ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందిన విద్యార్థులకు సరిపడ్డ హాస్టల్ లేవన్నారు. చాలా మంది విద్యార్థులు విద్యాకు దూరం కావాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యంగా విద్యా సంస్థల ఆవరణంలో జీవకోన, లక్ష్మి పురంసర్కిల్, బాలాజీ సర్కిల్, భవాని నగర్ ప్రాంతాలలో ఎక్కువ విద్య సంస్థల ఉన్నాయని అక్కడ హాస్టల్ లేక విద్యార్థులు పీజీలో 5 వేల నుంచి 6 వేల చెల్లించలేక అవస్థలుపడుతున్నారు. సూళ్లూరుపేట, నాయుడుపేట లాంటి ప్రాంతాలలో కళాశాల హాస్టల్ లేక విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించలేక ఉన్నారని, తక్షణమే విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారులతో మాట్లాడి అవసరం ఉన్న చోట హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, తేజ, అశోక్, నరేంద్ర జిల్లా నాయకులు హర్షద్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలంలో సాహసం స్వచ్ఛంద సంస్థ విజయనగరం వ్యవస్థాపకులు మాచవరం గణేష్ సౌజన్యంతో సంస్థ ప్రతినిధులు శివకోటి, ధవీన్ సోమవారం ఏర్పేడు మండలంలో పలు పాఠశాలలు విద్యార్థులకు బ్యాగులు. పెన్సిల్లు,జామెంట్రీ బాక్సులు, నోటు పుస్తకాలు. పెన్సిల్. రబ్బరు తదితర సామాగ్రిని అందించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పాతవీరాపురంలో జరిగిన వితరణ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవుపట్ల శ్రద్ధతో చదవాలని. సోమరితనానికి అలసత్వానికి దూరంగా ఉండాలని జీవితంలో సాధించాలనుకున్న లక్ష్యాలను ఉన్నతంగా ఎంచుకోవాలన్నారు. సాహ సం స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి చిత్తూరు. నెల్లూరు జిల్లాలు ప్రతినిధి శివకోటి మాట్లాడుతూ విద్యార్థులు సునామీలా లక్ష్యాలను చేరుకోవాలని. ఏరోజు చేయాల్సిన పనిని ఆరోజే చేయాలని. విద్యార్థులు మీద తల్లిదం డ్రులు పూర్తిగా నమ్మకం ఉంచి వారిని ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరుకోగలరని. విద్యార్థి ఎదుగుదలలో ఉపాధ్యాయులు పాత్ర తల్లిదండ్రులు పాత్ర కీలకంగా ఉంటుందని సాహసం స్వచ్ఛంద సంస్థ తరఫున విద్యార్థులకు భవిష్యత్తులో కూడా ఇతోధికంగా సేవ చేస్తామని మాకు ఈ అవకాశాన్ని మండలంలో కల్పించినందుకు ఎంఈఓకి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో చిందేపల్లి బండివాని పల్లి అమ్ముదూరు. మునగలపాలెం. వెంకటంపాలెం పాఠశాల విద్యార్థులకు కూడా ఆయా పాఠశాలలో ఈ సమాగ్రిని వితరణ చేశారు. కార్యక్రమంలో సాహసం సంస్థ సభ్యులు ధవీణ్. బాబు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లక్ష్మీ, ఉపాధ్యాయులు పద్మజ, వెంకటేశ్వర్లు, డాక్టర్ దేవరాజులు, ఉషారాణి, శ్రీహరి, హెప్సిబారాణి, శంకరయ్య, దేవరాజులు, గురవారెడ్డి. లక్ష్మణ రావు, నిరంజన్, వాసు, బాలాజీ, మునికృష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు బహుమతులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించిన జూడో క్రీడలు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రస్థాయి క్రీడాకారులు పోటీలలో విన్నర్స్‌కు మెడల్స్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుత్తూరు ప్రభాకర్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాచగున్నెరి మాజీ సర్పంచ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాట్మింటన్ చైర్మన్ బొల్లినేని జగన్నాథం నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, స్టేట్ జూడో అబ్జర్వర్ ప్రతాప్ రెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రటరీ బాబు, డిఎస్ఏ కోచ్ గోపి, పిడి వెంకట ముని, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మితాహారంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని డాక్టర్ వెంకయ్య బాబు తెలిపారు. రాష్ట్రీయ సేవాసమితి, మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం టాటా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం టాటా నగర్ లోని రాస్ క్లస్టర్ నందు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వెంకయ్య బాబు విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. టాటా ట్రస్ట్ సౌజన్యంతో గత మూడు ఏళ్లుగా ఉచిత క్యాన్సర్ వైద్యశిభిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రైనింగ్ కో ఆర్డినేటర్ నాగేశ్వర్ మాట్లాడుతూ బరువు తగ్గడం, జ్వరం వస్తుండడం, దగ్గు వస్తుండడం, నిరంతరం తలనొప్పి ,మూత్రనాళంలో రక్తం రావడం, నీరసంగా ఉండడం వంటి కారణాలు వస్తున్నప్పుడు వెంటనే డాక్టర్ ని సంప్రదించి వారి సలహాలు సూచనలు మేరకు మందులు వాడాలన్నారు. అనంతరం 150 మంది కి బీపీ, షుగర్, హెపటైటిస్, నోరు, రొమ్ము, గర్భసంచి సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ఆసుపత్రి సిబ్బందితోపాటు రాస్ సిబ్బంది,ధనలక్ష్మి, సత్యనారాయణ, జమునారాణి, శశికళ, రేఖారాణి, నరసమ్మ పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీకొండ మల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## పలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని బల్లవోలు, తిక్కవరం, నాంచారమ్మపేట, కాకువారిపాళ్ళెం గ్రామాల్లో "పల్లె పండుగ" కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సి.సి రోడ్లు గాని, డ్రైనేజీ కాలువలు గాని మరి ఏ ఇతర పనులు చేసుకునేందుకు నిధులను మంజూరు చేయడం జరిగింద తెలిపారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అర్హులైన వారికి పింఛన్లు, పేదవారికి ఇల్లు నిర్మించేందుకు త్వరితగతిన సహాయం చేయుటకు ఆమోదం తెలిపారని,త్వరలోనే అందరికీ న్యాయం చేకూరుతుందని తెలియజేశారు.ఈ దీపావళి పండుగకు ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్ ను పంపిణీ చేస్తామని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి,జెడ్.పి.టి.సి మన్యం శీనయ్య,కార్యదర్శి చిరంజీవి, మహిళా అధ్యక్షురాలు నెలటూరు సుప్రజ,దువ్వూరు వినయ్ రెడ్డి,చెరుకూరి పద్మజ,చెరుకూరి వెంకటకృష్ణయ్య,మేఘనూరు వెంకటకృష్ణయ్య,ఉడత రాజయ్య,ఉడత శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డి, పెజ్జాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసరావు,గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.జనార్ధన రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** ప్రముఖ ప్రజా డాక్టర్, సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి కారకులైన డా.సి జనార్ధన్ రెడ్డి 70వ జన్మదిన వేడుకలు సోమవారం రెడ్డి సంఘ సభ్యుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో సనత్ కుమార్ రెడ్డి, బండి ధనంజయ రెడ్డి, నెలబల్లి సిద్ధారెడ్డి, ప్రజెంద్ర రెడ్డి, మూలి హరనాథ్ రెడ్డి, ఆమంచెర్ల భాస్కర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, హరనాథ్ రెడ్డి, యారమాక కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల సమీపంలో మద్యం షాపులు తొలగించండి



**తిరుప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యాసంస్థల సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం షాపులను తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఎంఆర్ పల్లి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం షాపులు ఈ ప్రాంతంలోని వివిధ విద్యాసంస్థలకు సమీపంలో ఉండటం వల్ల, విద్యార్థులు మహిళలు భద్రత, క్రమశిక్షణకు ప్రమాదం ఉందని వెంటనే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్ కార్యదర్శి భగత్ రవి కలెక్టర్ కు వినతి అందజేశారు. ముఖ్యంగా ఎంఆర్ పల్లి సర్కిల్, సీతమ్మ నగర్ రోడ్డు సమీపంలో మద్యం దుకాణాలు విద్యాసంస్థల మధ్య దూరానికి సంబంధించిన చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించారన్నారు. నారాయణ జూనియర్ కళాశాల ఎంఆర్ పల్లి సర్కిల్ సమీపంలో ప్రతిపాదిత దుకాణానికి 100 మీటర్ల కంటే తక్కువ దూరంలో ఉందని, ఇది ఎక్సైజ్ చట్టాలు, మార్గదర్శకాలను నేరుగా ఉల్లంఘించిందని, మద్యం దుకాణాలు పాఠశాలలు, కళాశాలల నుండి సురక్షితమైన దూరం పాటించాలని కోరారు. అలాగే సీతమ్మ నగర్ రోడ్డులో ప్రతిపాదించిన రెండవ మద్యం షాపు మొలక విద్యాసంస్థల నుండి 50 మీటర్ల కంటే తక్కువ దూరంలో ఉందని తెలిపారు. దీనికి సమీపంలోనే హాస్టల్లో నివసించే విద్యార్థుల పైన ముఖ్యంగా మహిళలపై తీవ్ర ప్రభావం చూస్తుందన్నారు. ఎంఆర్ పల్లి ప్రాంతంలో అనేక బాలికల హాస్టల్స్ తో ఉన్నాయని, సున్నితమైన ప్రాంతంలో మద్యం షాపులు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా విద్యా సంస్థలకు మద్యం దుకాణాలకు చుట్టుపక్కల 100 మీటర్లు దూరం తప్పనిసరి ఉండే విధంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన మద్యం దుకాణాలను తెరవకొండ చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఆర్ పల్లి ఏరియాలో విద్యా వాతావరణాన్ని, విద్యార్థుల భద్రతను పరిరక్షించేందుకు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఎక్సైజ్ అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ వినోద్, అశోక్, నరేంద్ర, హర్షద్ పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు భూమి పూజ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** గ్రామాల్లో అభివృద్ధిని మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ ప్రగతికి అండగా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో మండలంలోని భీమ్ గాని పల్లి పంచాయతీ పరిధిలోని బోనెపల్లి ఏతూరు పంచాయతీలోని నల్లగుట్లపల్లి గ్రామాల్లో పై కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ జనసేన మండల అధ్యక్షుడు విరుపాక్షిజనసేన జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ సిసి రోడ్లకు భూమి పూజా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో ప్రగతి సాధించడం కోసం కూటమి ప్రభుత్వం పల్లి పండుగ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించడమే ధ్యేయమన్నారు గత ఐదేళ్ల పాలనలో గ్రామాలకు ఒక రూపాయి నిధులు రాకపోవడంతో సర్పంచులు ఎంపీటీసీలు సైతం ఏమి చేయలేని పరిస్థితుల్లో గ్రామాల అభివృద్ధి కుంటిపడిందన్నారు అదే మా ప్రభుత్వ వచ్చినటువంటి ఇప్పటికే గ్రామాల అభివృద్ధి కొరకు దాదాపు 600 కోట్ల రూపాయలు రిలీ చేయడం జరిగిందన్నారు ఈ నిధులతో గ్రామాల అవసరమైన అన్ని పనులను చేపడుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కే గంగాధర్, ఎక్స్ ఎంపీటీసీ గంగులప్ప, వడ్డెర సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు రూరల్ కార్యదర్శి శ్రీనివాసులు, బాలాజీ, హరి తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటాడని కౌలుకి ఇస్తే భూమి నాదేనంటూ అడ్డం తిరిగిన కౌలు రైతు



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** కౌలుకు పొలం ఇస్తే ఓ వ్యక్తి అడ్డం తిరిగి పొలం నాదేనంటూ అడ్డం తిరిగాడు. నా అనేవారు లేని ఆ ఒంటరి మహిళ కాళ్లరిగేలా మండల స్థాయి అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది. ఈ విషయాన్ని ఆ మహిళ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షానవాజ్ ల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో సోమవారం ఆ నాయకుల ఆధ్వర్యంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన షేక్. జమీలకు చిట్టేడు గ్రామంలో సర్వే నెంబర్ 297-2 లో 71 సెంట్ల పట్టా భూమి ఉంది. జమీల భర్త అన్సర్ అనారోగ్యంతో మృతి చెందారు. వృద్ధురాలైన జమీల ఆ భూమిని గత పదిహేనేళ్లుగా ఫయాజ్ అనే వ్యక్తికి లీజుకిచ్చింది. ఫయాజ్ భూమి యజమాని జమీలకు సమాచారం ఇవ్వకుండా బోరువేశాడు. ఈ విషయం తెలుసుకున్న జమీల ఫయాజ్ ను నిలదీసింది. ఈ భూమి నాదేనంటూ ఫయాజ్ అడ్డం తిరిగాడు. దీంతో కోట మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. ఈ విషయాన్ని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి సబ్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఒంటరి వితంతు మహిళకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ సమస్య వివరించిన వెంటనే సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బాధితురాలు షేక్ జమీల, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ షానవాజ్ ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలు, కాయగూరలు పెంపకంపై అవగాహన

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట కార్యాలయం నందు మూడు మండలాల పరిధిలో 46అంగన్వాడీ కేంద్రాలు పోషణ వాటిక ద్వారా సెలక్ట్ అయినవి. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిఎఓ ఉమామహేశ్వరీ మాట్లాడుతూ సెలెక్ట్ అయిన అంగన్వాడీ కేంద్రాలలో ఆకుకూరలు, కాయగూరలు తప్పనిసరిగా పెంచాలని తగు సూచనలు ఇచ్చారు.అలాగే మూడు మండలాల అగ్రికల్చర్ ఆఫిసర్స్ పెళ్లకూరు ప్రవీణ, నాయుడుపేట గణేష్, ఓజిలి విజయలక్ష్మి. హార్టికల్చర్ ఆఫీసర్ శారదా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆకుకూరలు, కాయగూరలు ఎలా పెంచాలి,పెంచుకోవడానికి ఎలాంటి పద్ధతులు చేయాలి,ఎంత స్థలం కావాలి, దాని గురించి అవగాహన కల్పించారు, అలాగే ZBNF శ్రీనివాసులు, అనంతరాము పాల్గొన్నారు. వీటికి ఎలాంటి ఎరువులు వాడాలి అనే దాని గురించి అవగాహన కల్పించారు, రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులు వాడాలని అవగాహన కల్పించారు, వీటి వల్ల ఎలాంటి జబ్బులు రావని తెలియజేశారు,ఈ కార్యక్రమానికి 46 అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు హాజరయ్యారు. మూడు మండలాల సూపర్వైజర్ ఎస్ కె ఆశ బేగం సృజన మణమ్మ, సాయి లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గెస్ట్ లెక్చర్లకు దరఖాస్తులకు ఆహ్వానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రం అధ్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ స్వరూప స్వరూప తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు. ఈ నెల 28న ఒరిజినల్ సర్టిఫికెట్‌తో కళాశాలకు హాజరు కావాలని ఆమె తెలిపారు.

## మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలంలో పెండింగ్ భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా సిపిఐ నాయకులు తాహసిల్దారుకి వినత పత్ర ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య. వ్యవసాయ కార్మిక సంఘం డివిజన కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ మద్దిలేడు రెవిన్యూ సర్వేనెంబర్1లో 26 ఎకరాలు ప్రభుత్వ భూమిని దళితులకు ఇవ్వాలని. రామాపురం సర్వే లెక్క దాకలలో ఉన్న దళితులకు ఇచ్చిన



భూములకు సర్వే జరిపి వారి భూములు వారికి చూపించాలని. భగత్ సింగ్ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని. నారాయణపురం పంచాయతీ ముల్లపూడిలో కాలవ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి లేఅవుట్ కురోడ్లు వేసుకున్న రియల్ ఎస్టేట్ వారిపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు రాజయ్య. మనీ. రమణయ్య. పెంచలయ్య. మహిళల పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి బోర్లు మంజూరు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** పట్టభద్రుల శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ వారి సూచనల మేరకు శాంతీపురం మండలమునకు త్రాగునీటి పనులకు చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు కుప్పం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ మంజూరు మంజూరు చేసినట్టు ఎంపీడీవో తిలిపారు. వీటిలో ఒక్కో అంగన్ వాడీ కేంద్రానికి రూ.37,000/- చొప్పున 26 అంగన్ వాడీ కేంద్రాలకు మొత్తం రూ.9,36,000/- లు త్రాగునీటి సౌకర్యం కల్పించుటకు పనులు మంజూరు కాబడిందని మరియు టాయిలెట్ల నిర్మాణానికి గాను ఒక్కో అంగన్ వాడీ కేంద్రానికి రూ.17,000/- చొప్పున 15 అంగన్ వాడీ కేంద్రాలకు మొత్తం రూ.2,55,000/- లు మంజూరు చేసినట్టు తెలిపారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య నివారణ కోసం 15 గ్రామాలలో బోర్లు వేసి మోటార్లు బిగించుటకు 15 పనులకు గాను మొత్తం 40 లక్షల రూపాయలు మంజూరయ్యింది అని పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయిస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.పి.ఆర్.కుమార్ తెలిపారు. మండలములోని 11 గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టుతున్నట్లు తెలిపారు. మిగిలిన గ్రామాలలో గుర్తించిన త్రాగునీటి పనులను వెంటనే మంజూరు చేయుటకు ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త దయానంద రెడ్డిని పరామర్శించిన మురళీమోహన్

**యాదమరి, మేజర్‌న్యూస్:** గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధ పడుతున్న యాదమరి మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్త దయానంద రెడ్డిని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం యాదమరి మండలం పర్యటనలో భాగంగా లిపూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ క్రిష్టంపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, కార్యకర్త దయానందరెడ్డి నివాసంకు చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం కోసం అవసరం అయ్యే సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దయానంద రెడ్డి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## భారతికి మహిళా శిరోమణి పురస్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చిన్న బజార్ వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సి భారతికి మహిళ శిరోమణి పురస్కారం లభించింది. ఉపాధ్యాయునిగా విద్యలోను, ఎన్సిసి లోను పిల్లలకు విజ్ఞానంతో పాటు క్రమశిక్షణతో భావి భారత పౌరులుగా అందించేందుకు ఆమె చేస్తున్న కృషిని గుర్తించి వే ఫౌండేషన్ సంస్థ పైడి అంకయ్య ఆమెకు అవార్డును ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సోమవారం మహతి కళాక్షేత్రంలో వే ఫౌండేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విసి ఆచార్య అప్పారావు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తహసున్నిసా బేగం చేతులమీదుగా అవార్డును అందజేశారు. ఈ వేడుకలు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పోటీలలో విజేతలు గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెడల్స్ ప్రధానం చేశారు.



## ఉత్తమ విద్యార్థులకు బహుమతులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఉన్నత స్థాయి దిశగా విద్యార్దులును ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దడంలో లిటిల్ మాస్టర్ అబాకస్ ఇన్స్టిట్యూట్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో నగరాలుకు మించి పిల్లలకు అబాకస్ విద్యను బోధిస్తున్నది. అనగా ఇటీవలే చెన్నైలో జరిగిన అంతర్జాతీయ అబాకస్ పోటీలలో అరుదైన ఘనతతో అత్యున్నతమైన మొదటి స్థానంను నిలబెట్టుకున్నారు. అదేవిదంగా నిన్న జరిగిన ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ ఫంక్షన్‌లో అందరి ఆలోచనలను అబ్బురు పరిచినటువంటి విద్యార్థి ఆకాంక్ష అరుదైన జ్ఞానాన్ని సాధించింది. అది ఏకకాలంలో ముగ్గురు వ్యక్తులు అడిగేటువంటి లెక్కలకు తిరిగి ఏకకాలంలో ముగ్గురు వ్యక్తులకు సరైన సమాధానాలు చెప్పడం అరుదైన జ్ఞానం నగరాలకు మించి తమ తమ విద్యార్థులు ప్రత్యేక జ్ఞానాన్ని సంపాదించారని లిటిల్ మాస్టర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు. డైరెక్టర్ ఆర్ దివ్య. చైర్ పర్సన్ ముని కుమార్ సుస్పష్టంగా తెలియజేస్తున్నారు. ఏకకాలంలో విషయంపై ఎవ్వరికైనను ఏ సందేహ%శీ% ఉన్నచో మా ఇనిస్టూట్ కు మీకు ఎల్లప్పుడూ శాశ్వత ఆహ్వానం పలుకుతుంది. అయితే ఇటీవలే 22/9/2024 తేదీన అబాకస్ మెంటల్ అర్థమెటిక్ టీచర్ అసోసియేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ ఆన్లైన్ అబాకస్ కాంపిటీషన్లో శ్రీకాళహస్తిలో ని ఎల్. ఎం. ఎ ఇన్స్టిట్యూట్ నుండి 32 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 27ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్. 3 చాంపియన్స్. ప్రత్యేకత ఏమిటంటే ఒకటి, రెండు స్థానాలు రావడం. మొదటి స్థానం బహుమతులను అత్యధికంగా విద్యార్థులు గెలుచుకున్నారు. దీనికి సంబంధించి సమావేశ కార్యక్రమంలో విద్యార్దులకు బహుమతి పంపిణీ జరిగింది. అయితే ఇందులో ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ గెలుపొందిన విద్యార్థులు:- మొదట



లెవెల్ - గుణశేఖర్, మిశాల్, రిత్విక్, నందకిషోర్, లిఖిత, మోహన్ కృష్ణ, సమన్విక, ధృబోజ్యోతి. మాన్విత ప్రజ్వాల్. చంద్ర శేఖర్. అఖిల్. రితేష్. గగనసింధు. ఖ్యాతేశ్వర్ యాదవ్. బిలేష. రెండవ లెవెల్ -భవదీప్. మూడవ లెవెల్- కీర్తిక. పూర్వాజ్. తనీష్. మహేష్ చంద్ర. చక్రినంద. యోగీశ్వరి. నాలుగవ లెవెల్ -చరిష్మా, హేమేష్, విష్ణువల్లబ్. ఆరవ లెవెల్- హేమిష్. ఛాంపియన్ గా మొదట లెవెల్ - రితేష్, సెకండ్ లెవెల్ - నీరవ్ రాయ్, రిషి, విద్యార్దులు విజేతలుగా నిలిచారు. ఈ సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు నాగలాపురం మండలం, ఎస్.ఎస్ పురంలో జడ్పీ హై స్కూల్ , హెడ్ మాస్టర్ రాజులపాలెంలో రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు గోపి. ఎంప్లాయిస్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హేమ కుమార్. ఎం. విష్ణు వర్ధన్ రెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్. బ్రాంచ్ మేనేజర్. శ్రీకాళహస్తి శాఖ లిటిల్ మాస్టర్స్ ఇనిస్టూట్ చైర్మన్ ముని కుమార్. పాల్గొన్నారు. అబాకస్ సంస్థ నిర్వాహకురాలు మేనేజింగ్ డైరెక్టర్. చీఫ్ ట్రైనర్ ఆర్. దివ్య. తమ సంస్థ నుండి అత్యధికం మొదటి స్థానంలో గెలుపొందడం చాల సంతోషంగా ఉంది. గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

**ఓజిలి,మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు ఆరోగ్యం ప్రకృతి వ్యవసాయం చేసి భావితరాలకు మంచి ఆరోగ్యాన్ని అందివ్వాలని ఓజిలి మండల విద్యాశాఖాధికారిణీ శైలజా అన్నారు. ప్రకృతి వ్యవసాయానికి, వాటి ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు మన ఆరోగ్యానికి ఎంతో మంచివని, వాటిని ప్రోత్సహించాలని సూచించారు. సోమవారం ఓజిలి మండల కేంద్రము లోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను ఎంపీడీవో రజనీకాంత్ ఈఓపిఆర్డి మోహన్ సంబంధిత అధికారులతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రసాయన ఎరువులు, పురుగు మందులతో పండించే కూరగాయలు,



పంటలతో అనేక రకాల వ్యాధులు వస్తాయని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు ఎంతో ఆరోగ్య వంతంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు,అధికారులు, ప్రజాప్రతినిధులు సదరు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కాయగూరలను, ఆకుకూరలను, పండ్లను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచి ఆరోగ్యకరమైన పద్ధతులలో పండించిన సదరు ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలో హానికారక క్రిమిసంహారక మందులు వాడకుండా సేంద్రియ ఎరువులతో సాంప్రదాయ పద్దతిలో వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు పండిస్తారు, వాటిని మనం వాడడం ద్వారా మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని తెలిపారు. అలాగే మనం సదరు ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శైలజా లతో పాటు పలువురు అధికారులు కాయగూరలను ఆకుకూరలను కొనుగోలుచేశారు. ఈకార్యక్రమంలో డి.యంయంటి. వీరఘయ్య, ఓజిలిమండలఇన్చార్జి. జైతున్. బీ,రాజేష్,ధనుంజయులు, అజిత.యామిని.చెంచమ్మ ,టిగురవయ్య, బి.గురవయ్య, ప్రశాంతి,శ్రావణి, మాధురి,రేవతి, షబ్న,సాయిప్రియ, సుమతి, పుష్పలత, భారతి, చెంచులక్ష్మి , ఉమా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ నడింపల్లి గ్రామ దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలమనేరు ప్రజా సంఘాల జేఏసీ నాయకులు సోమవారం అధికారులను డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పలమనేరు ప్రజా సంఘాల జేఏసీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మానవ నాయకులు డి.వి .మునిరత్నం, పార్థసారథి, బిఎస్.పి నాయకులు శివాడీ గోవిందు, మహానాడు నాయకులు మంజునాథ్, చంద్ర కుమార్, దళిత మహాసభ నాయకులు శ్రీనివాసులు, జై భీమ్ సంఘం నాయకులు అమర నారాయణ, శివన్న మాట్లాడుతూ, వాల్మీకి జయంతి సందర్భంగా పెద్దపంజాణి మండలం నడింపల్లి గ్రామంలో డప్పులు కొట్టాలని కొంతమంది యువకులు పిలవడంతో డప్పు కొట్టడం తనకు రాదని నిరాకరించిన ఓ వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి చేసి రక్తపు గాయాలు చేయడంతో పాటు, అడ్డొచ్చిన బాధితుడి తల్లి, తండ్రులను తీవ్రంగా గాయపరచడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. కులం పేరుతో తిట్టడంతోపాటు, దళితులను గ్రామంలో నుండి ఎల్లగొట్టాలని, తమ ఇళ్లల్లో ఉన్న నాటు తుపాకులు తెచ్చి చంపేద్దామనడం



దుర్మార్గమన్నారు. ప్రాణపాయముతో బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఇంతవరకు పోలీసులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలో దళితులపై విపరీతమైన దాడులు జరిగినా అధికారులు ,నాయకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని లేనిపక్షంలో పోలీస్ స్టేషన్ ముందర బాధితులతో కలిసి నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

## అండర్ 19 జాతీయ స్థాయికి టి.శ్రీలక్ష్మి ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్ జి ఎఫ్ ఐ సాఫ్ట్ బాల్ అండర్ 19 ఛాంపియన్ షిప్ జాతీయస్థాయి పోటీలకు శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని టీ.లక్ష్మి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి భువనేశ్వరి తెలిపారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర జిల్లాల సాఫ్ట్ బాల్ అండర్-19 బాలిక, బాలుర విభాగంలో అక్టోబర్ 2 నుంచి 4 వరకు ఏలూరు జిల్లా గురుకుల కళాశాలలో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన టి.శ్రీ లక్ష్మి, ఎమ్.నిఖత, పి.తనూజ స్మార్ట్ బాల్ అండర్ 19 విజేతలగా నిలిచారు. ఈ మేరకు సోమవారం విద్యార్థినిలను అభినందించారు. ఇదే ఉత్సాహంతో పోరాట స్ఫూర్తితో జాతీయ స్థాయిలో గెలుపొంది కళాశాలకు టిటిడికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రిన్సిపల్, అధ్యాపకులంతా ప్రోత్సహించి అభినందించారు.

## పారిశుధ్య పనులు పరిశీలన



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ రోడ్డులో చేపడుతున్న పారిశుధ్య పనులకు కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, పార్టీ విస్తరణ కమిటీ సభ్యులు మంజునాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైనేజీల్లో మురుగు నిల్వలు, చెత్తా చెదారం తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వారు స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల జరుగుతున్న పనులను వారు సోమవారం పర్యవేక్షించారు. వర్షపు నీటి నిల్వ, మురుగు తొలగింపు చర్యలు వేగవంతంగా చేపడుతున్నట్లు వారు స్పష్టం చేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తెలత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అర్బన్ సిఐ జిటి నాయుడు స్పష్టం చేశారు.

## శ్రీ చెంగాళ్ళమ్మ ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:**



సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో కాళంగి నది ఒడ్డున కొలువు తీరాన ఉన్న శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ ఆలయంలో ఉన్న పరాకామణి (హుండి) లెక్కింపు సోమవారం దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ సి.హెచ్.శ్రీనివాసబాబు 'సహాయ కమిషనర్ ' ప్రసన్న లక్ష్మి . పర్యవేక్షణలో ' లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 116 రోజులకు గాను 67 '98.889 రూపాలు నగదు 'విదేశి కరెన్సీ యు.యస్.ఎ. 131 డాలర్స్' యు.ఎ.ఇ. 160 'దిరహమ్స్' సౌది రియాల్స్- 7 ఇంగ్లాండ్ పౌండ్స్ 20. సింగపూర్ 'డాలర్స్ 30 ఆస్ట్రేలియా '20. కువైట్ ' కాల్ 'దినార్' ఫేం హున్టే క్రౌనర్-300 'సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ '100/ యూరో' 5 ఆదాయం రావడం జరిగింది . ఈ కార్యక్రమంలో తిరుమూరు సుదాకర్ రెడ్డి 'దేవస్థానం సిబ్బంది 'మెప్మా సభ్యులు ' విశ్రాంతి భ్యాంక్ ఉద్యోగస్తులు 'పోలీస్ శాఖ సిబ్బంది బీ రెవిన్యూ శాఖ సిబ్బంది .తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం పుస్తకాలు పంపిణీ

**పలమనేరు, మేజర్ న్యూస్:** విలువలు వలువలతో సమానమని శతావధానిఆముదాల మురళి అన్నారు.సోమవారం స్థానిక బాలికలగురుకుల పాఠశాలలోఅమృత భారతి ఫౌండేషన్ వారిచే విద్యార్థినీలకు వివేకానందుని జీవితం ఆదర్శాలు అనే పుస్తకాలు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వలన మసిస్క వికసిస్తుందన్నారు. రామకృష్ణ సేవా సమితి తిరుపతి పుదీపట్ల వారు20 వేల రూపాయలు విలువ చేసే శానిటరీ నాప్ కిన్ లను కాల్చే రెండు యంత్రాలను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాదం నాయుడు,రామకృష్ణ,అచ్యుత్,అఖిల్, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఇనోవా కారుతో సహా ఎర్రచందనం దుంగాలు స్వాధీనం

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఇనోవా కారుతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న సంఘటన కాలువ పల్లి వద్ద చోటుచేసుకుంది. పలమనేరు అర్బన్ సీఐ నరసింహారాజు కథనం మేరకు వివరాలు ఇలా... రూరల్ మండలంలోని కాలువ పల్లి వద్ద సోమవారం ఎర్రచందనం దుం గలను ఇనోవా కారులో తరలిస్తున్నారన్న సమాచారంతో పలమనేరు అర్బన్ సీఐ నరసింహారాజు, ఎస్సై స్వర్ణ తేజతో కలసి వెళ్లి పట్టుకోవడం జరిగింది. ఇనోవా కారులో ఎర్రచందనం 345 కేజీలు గ్రేడ్ 1 దుంగలు స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ 13 లక్షలు ఉంటుందని తెలిపారు.ఇందులో కారు విలువ 12 లక్షలు మొత్తం 25 లక్షలు ఉంటుందని తెలిపారు. ఎర్రచందనం తరలించడానిక



ిప్రయత్నించినవారిని పట్టుకుంటామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుపోలీసులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు చేయండి

**- తెలుగుదేశం పార్టీ శ్రేణులకు బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం



పార్టీ సభ్యత్వాలు పూర్తి చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంపై శ్రీకాళహస్తి నియోజకవర్గ%శీ% తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు అవగాహన సదస్సు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని మండలాలు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం మండలాల వారిగా సమావేశాలు జరిపి సభ్యత్యాలు గురించి చర్చించాలని. ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర ఉర్దూ హై స్కూల్‌లలో ఆకస్మిక తనిఖీలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ బాలుర,ఉర్దూ హై స్కూల్ లలో పలమనేరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ లిఖిత ఆకస్మికంగా తనిఖీలను చేపట్టారు. ఆ సందర్భంగా హై స్కూల్ లకు చెందిన విద్యార్థులకు మధ్యాహ్నం వేళల్లో అందించే వంటగదిలను పరిశీలించారు. అలాగే నిత్యవసర సరుకులు నిల్వ ఉన్నగదిలో బియ్యం కోడిగుడ్లులను పరిశీలించారు.విద్యార్థులకు భోజనాలు పరిశుభ్రంగా వండి రుచిగా విద్యార్థులకు అందించాలని అక్కడ సిబ్బందికి తెలియజేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈ తనిఖీలను చేపట్టామని జడ్జ్ లిఖిత పేర్కొన్నారు .అయితే ప్రభుత్వ బాలుర హైస్కూల్లో వంటగది పైకప్పు పూర్తిగా దెబ్బతినిందని వంటలు వండేటప్పుడు వర్షపు నీరు అందులో పడే అవకాశం ఉంది కాబట్టి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత ప్రధానోపాధ్యాయునికి జడ్జ్ ఆదేశించారు. అలాగే మధ్యాహ్నం పిల్లలకు వడ్డించే భోజనాలను జడ్జ్ భుజించి రుచికరంగా అందించడం లేదని పూర్తి నాణ్యతను పాటించి రుచిగా భోజనాలను విద్యార్థులకు అందించాలని అక్కడి మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు జడ్జ్ లిఖిత సూచించారు. ఇదేవిధంగా ఉర్దూ హై స్కూల్లో కోడి గుడ్డు కుర్మా



సక్రమంగా వండలేదని అక్కడి నిర్వాహకులకు తెలిపారు. ప్రభుత్వం ఆదేశించిన మేనో ప్రకారం విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలని తెలిపారు. ప్రస్తుతం ఏవైతే తనిఖీలు చేపట్టి పనులను పూర్తి చేయాలని తెలిపారు.ఆ పనులను వెంటనే పూర్తి చేయాలని మరో మారు ఇదే స్కూల్లో తనిఖీలను చేపట్టనున్నామని ప్రస్తుతం తనిఖీలో తెలిపిన పనులన్నీ పూర్తి చేయకపోతే తగు చర్యలను చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, సీనియర్ న్యాయవాది ఎల్. భాస్కర్,పోలీసు సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారవేత్తలకు శిక్షణ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, యునైటెడ్ నేషన్స్ ఏషియన్ అండ్ పసిఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఫర్ డెవలప్మెంట్ సంయుక్తంగా వైఫై డిఎక్స్ ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఉపకులపతి ఆచార్య వి.ఉమ తెలిపారు. సోమవారం సావేరి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం "విమెన్ ఐసీటీ ఫ్రాంటియర్ ఇనిషియేటివ్" అనేది వైఫై డిఎక్స్ గా నూతనంగా రూపుదిద్దుకొని, మహిళా వ్యాపారవేత్తలను డిజిటల్ ప్రపంచంలో ముందుకు తీసుకువెళ్లడానికి అవసరమైన



శిక్షణలు, సామర్థ్యాలను అందించేందుకు రూపొందించబడిందన్నారు. భారతదేశంలో ఏకైక "ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్" సెంటర్గా, 2018 నుండి 3,000 మందికి పైగా మహిళలకు తాము శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళల ఆత్మనిర్భరతను అభివృద్ధి చేయడంలో మహిళా వర్సిటీ ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. ఈనెల 24 నుంచి మూడు రోజులు పాటు ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు, ఎన్జీవోస్ కు అవసరమైనటువంటి, డిజిటల్ టెక్నాలజీ నైపుణ్యతను నేర్పించనున్నారని వెల్లడించారు. ఈ కామర్స్, డిజిటల్ మార్కెటింగ్, బిజినెస్ అనలిటిక్స్ వంటి వివిధ మాడ్యూల్స్ లో ట్రైనింగ్ ఇవ్వను న్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఫిలిప్పీన్స్ థాయిలాండ్ సింగపూర్ నుంచి ట్రైనర్స్ విచ్చేస్తున్నారని తెలిపారు. దాదాపు 70 మంది ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని వివరించారు. ఈ కార్యక్రమం లక్ష్యాలు, ఆశించిన ప్రభావం, భారతదేశంలోని మహిళా వాణిజ్యవేత్తలకు అందించే అవకాశాల గురించి చర్చించబడుతుందని ఈ కార్యక్రమానికి కియాంకు, డైరెక్టర్, యుఎన్ ఎపి సిఐసిటి వారు విచ్చేయనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఆచార్య పి. విజయలక్ష్మి, పిఆర్ఓ డాక్టర్ ఎన్. శ్రీరజిని పాల్గొన్నారు.

# డ్రిప్ పరికరాల మంజూరుకు ప్రాథమిక తనిఖీని పది రోజుల్లో పూర్తి చేయండి : కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** డ్రిప్ పరికరాల మంజూరు నిమిత్తం ప్రాథమిక తనిఖీ ని పది రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆర్ఎస్‌కె ఇన్చార్జిలను ఎమ్ఐ కంపెనీలు ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా బిందు తుంపర్ల సేద్య పరికరాలను సబ్సిడీతో అందించే విషయమై ఆర్ఎస్‌కె ఇన్చార్జులు, ఎమ్ఐ కంపెనీలతో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 26193.36 హెక్టార్లకు 25,972 మంది రైతుల రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరిగిందని ఇందులో 8306.09 హెక్టార్లు ప్రాథమిక తనిఖీ పూర్తి చేయడం జరిగిందని, పరిపాలన అనుమతులతో 11 93 మంది రైతులకు 1042.20 హెక్టార్లకు మైక్రో ఇరిగేషన్ పరికరాలను అందజేయడం జరిగిందని, బిల్ అప్డేషన్ అయ్యి 7912 మంది రైతులకు వారి వాటా చెల్లించేలా మెసేజ్ పంపడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక తనిఖీ పూర్తికాని హెక్టార్లను ఎమ్ఐ కంపెనీలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఆర్ఎస్ కె ఇన్చార్జులు ఎంఐ కంపెనీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇంకను బిందు తుంపర్ల సేద్యం పరికరాలు అవసరమైన రైతులను గుర్తించి వారిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చే ప్రక్రియను ఆర్ఎస్ కె ఇన్చార్జులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. దీనితో పాటు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు వారి వాటాలను చెల్లించేలా చేయడం ద్వారా పరిపాలన అనుమతులను త్వరితగతిన చేసేందుకు అవకాశం ఉంటుందని ఈ దిశగా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉద్యానవన ఏపీఎంఐపి అధికారులు మధుసూదన్ రెడ్డి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నారాయణవనం మండలంలోని సముదాయంలో రాస్ ప్రధాన కార్యదర్శి మునిరత్నం, రాస్ డైరెక్టర్ నాగరాజు ఆదేశాలు మేరకు చెన్నై శంకర్ నేత్రలయ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో సుమారు 120మంది కంటి సమస్యలు అయిన శుక్ల పరీక్షలు, రెటీనా పరీక్షలు చేసుకున్నారు. అందులో 20 మంది కంటి శస్త్ర పరీక్షలకు ఎంపిక చేసినట్టు శంకర్ నేత్రలయ అధికారి వెంకట ముని తెలిపారు. వారిని ఈ నెల 23వతేదీ చెన్నై శంకర్ నేత్రాలయకు తీసుకుని వెళ్లి కంటి శస్త్రచికిత్స చేయిస్తామ న్నారు. ఆయన మాట్లాడుతూ రాస్ వారు పుత్తూరు, నారాయణవనం, కార్వేటినగరం తదితర ప్రాంతాల్లోని పొదుపు సంఘాలు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విశేషంగా కృషి చేస్తూ ఉన్నారన్నారు. అలాగే వృత్తి శిక్షణతోపాటు, వైద్య శిభిరాలు నిర్వహిస్తూ మహిళా సంఘాలు సభ్యులతోపాటు వారి పిల్లలు, కుటుంబ సభ్యులుకు కూడా విద్య, వైద్యం అందిస్తున్నట్టు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకర్ నేత్రాలయ వైద్యులువేణు,, వెంకటముని, రాస్ అధికారి రవి, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పు ఫ్యాక్టరీ స్థలం పరిశీలించిన బృందం



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం దుగ్గరాజపట్నం లో సోమవారం ఉప్పు ఫ్యాక్టరీ సంబంధిత భూములను సెంట్రల్ కామర్స్ ఇండస్ట్రియల్ శాఖ బృందం పరిశీలించింది. మండలంలోని దుగ్గరాజుపట్నం గ్రామంలోని ఫ్యాక్టరీ సంబంధించిన భూములతో పాటు, పోర్టు భూములను పరిశీలన చేశారు, అలాగే తూపిలి పాలెం సముద్ర తీరానటూరిజం స్థలం సేకరణతో పాటు, ఆ ప్రదేశంలో ఉప్పు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు స్థలం పరిశీలించారు. ఈ పరిశీలనలో డిప్యూటీ సెక్రటరీ రాజేష్ సాతి, వాకాడు తాసిల్దార్ రామయ్య, మండల సర్వేయార్ శకుంతల బృందం సిబ్బంది ఉన్నారు.

## కోటలో అసలైన పల్లె పండుగ అంటే ఇది

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలం కేశవరం గ్రామంలో సోమవారం పొద్దున్నే 11కి పల్లెపండుగ కార్యక్రమం జరిగింది ఇందులో గూడూరు నియోజవర్గం శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇందులో కోట తాసిల్దార్ , కోట ఎంపీడీవో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ కోట మండలం కేశవరం గ్రామానికి కోటి 80 లక్షలు శాంక్షన్ అయిందని సిసి రోడ్లు మరియు తారు రోడ్లు వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణం. ఈ పన్నులను సంక్రాంతి లోపల చేస్తానని హామీ ఇచ్చాడు.



# పాత ఎంపీడీఓ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయం స్థలాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ భవన నిర్మాణం ఇటు అధికారులకు, అటు ప్రజలకు అందుబాటులో ఉండేలా విలాసవంతమైన గదులు సౌకర్యవంతంగా ఉండేవిధంగా చూడాలని త్వరగా పనులు కూడా ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో పాత ఎంపీడీవో భవనం శిథిలావస్థకు చేరడంతో కార్యాలయాన్ని వేరొక చోట తాత్కాలిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి దిశగా పనిచేస్తున్నారు. నాలుగు సంవత్సరాలకు పైగా నిర్మాణానికి నోచుకోని పాత ఎంపీడీవో స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణ ప్లాన్ ఎమ్మెల్యేకు అధికారులు చూపించారు. పునర్నిర్మాణానికి నిధులను కేటాయించడం జరిగిందని త్వరగా పనులు కూడా ప్రారంభించాలని ఎమ్మెల్యే తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఇక్కడ కార్యాలయం ఉంటె బస్టాండ్ సమీపంలో ఉండడంతో ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఏ అవసరం వచ్చినా నేను అందరికి అందుబాటులో ఉంటానని త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయిస్థానాని ఆయన తెలిపారు.





## చక్కటి పంచాంగం అందించేందుకే సదస్సు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజలకు చక్కటి పంచాంగం అందించేందుకే మూడు రోజులపాటు నిర్వహించే పంచాంగకర్తల జాతీయ సదస్సు ప్రారంభించినట్లు విసి ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి తెలిపారు. జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం జ్యోతిష్య వాస్తు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే పంచాంగ నిర్మాణం కొరకు 25 మంది పంచాంగకర్తలతో సోమవారం చెలికాని అన్నారావు సభాభవనం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ, ఉత్తరాఖండ్లోని, దేవప్రయాగ క్యాంపస్ డైరెక్టర్ ప్రొ.పి.వి.బి సుబ్రహ్మణ్యం విచ్చేసి మాట్లాడారు. విద్యాలయం ద్వారా పంచాంగ నిర్మాణం చేయడం పంచాంగంపై విశేష పరిశోధన చేసి తద్వారా అందరికీ సమచితమైన చక్కటి పంచాంగాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. జ్యోతిశాస్త్ర విభాగ వరిష్టాచార్యులు ప్రొ.రాధాకాంత ఠాకూర్ మాట్లాడుతూ జ్యోతిష విభాగం ద్వారా మరిన్ని పరిశోధనలు చేసి సామాజికంగా ఉపయోగపడే అనేక విషయాలపై పనిచేస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్‌కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా సామాజికంగా ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా పంచాంగం మాహాత్మ్యం లోకంలో ఎంతో ఉందని, విశ్వవిద్యాలయం ద్వారా విశ్వవిద్యాలయ ప్రత్యేక పంచాంగాన్ని జ్యోతిష వాస్తు విభాగం ద్వారా నిర్మాణం చేపడుతున్నామన్నారు. అందులో భాగంగానే ఇప్పుడు మూడు రోజులపాటు సుప్రసిద్ధ జ్యోతిష్య విద్వాంసులు, పంచాంగ కర్తలని ఆహ్వానించి వారి సూచనలు, సలహాలు తీసుకుని నూతన పంచాంగాన్ని నిర్మాణం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, వేదవేదంగా డీన్ ప్రొ.కృష్ణేశ్వర ఝా, కో-ఆర్డినేటర్స్ డా.చిత్తరంజన్ నాయక్, డా.కృష్ణ కుమార్ భార్గవ్, బాలాక్రామ్ సారస్వత్, డా.ధర్మదాసన్, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

## గుడిపాల క్రాస్‌లో 'విష్ణు ది డెకర్స్' బ్రాంచ్ ప్రారంభం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** విష్ణు ది డెకర్స్ పీవీసీ వాల్, సీలింగ్, త్రిడి డిజైన్స్ సంస్థ తమ రెండవ బ్రాంచిని సోమవారం ఉదయం గుడిపాల మండల క్రాస్ లో ప్రారంభించింది. ఆ సంస్థ యజమాని హేమంత్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా సంస్థను ప్రారంభించారు. గుడిపాల క్రాస్ ప్రగతి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆ సంస్థ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు, భవన యజమానులు హాజరయ్యారు. హేమంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2022 వ సంవత్సరంలో చిత్తూరు నగరం కట్టమంచిలో విష్ణు ది డెకర్స్ పేరుతో తమ తొలి సంస్థను ప్రారంభించామన్నారు. నాటి నుంచి నేటి వరకు తమ డెకర్స్ సంస్థ చిత్తూరు నగరంతో పాటు యాదమరి, గుడిపాల మండలాలకు చెందిన భవన యజమానుల మన్ననలను విశేషంగా పొందిదన్నారు. ఈ క్రమంలో గుడిపాల మండల భవన యజమానుల కోరిక మేరకు, తాము గుడిపాల క్రాస్‌లో నూతనంగా మరో బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. తక్కువ లాభాపేక్షతో నాణ్యమైన మెటీరియల్ ను వినియోగించి భవన యజమానులు నచ్చేలా, మెచ్చేలా వారి గృహాన్ని అందంగా డెకరేట్ చేస్తామని పేర్కొన్నారు. చిత్తూరు నగరానికి వచ్చే పని లేకుండా గుడిపాల క్రాస్ లోని తమ డెకర్స్ సంస్థ ద్వారా అందించే సేవలను గుడిపాల మండల పరిధిలోని భవన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా ఈ కార్యక్రమంలో డెకర్స్ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. హేమంత్ రెడ్డి, బాలాజీ రెడ్డి, జగదీష్, గిరిబాబు రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, శివ రెడ్డి, విద్యాసంస్థల అధినేత లోకేష్ రెడ్డి, మాస్టర్ స్కూల్ అధినేత హేమానంద రెడ్డి, మధురెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, చంద్రమౌళి, జనార్దన్, మోహన్, యాగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగిన విద్యార్థి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సుగాల మిట్ట పంచాయతీ లక్ష్మీ నాయక్ తాండకు చెందిన శ్రీకాంత్ కుమారుడు నరేంద్ర(17) పుంగనూరులోని ఎన్‌డిఆర్ విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. అతను సోమవారం పురుగుల మందు సేవించాడు. అతన్ని పుంగనూరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

# పోలీసు అమరవీరులకు అశ్రునివాళి

**పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం**
**అమరులైన పోలీసుల కుటుంబాలకు అండగా నిలవాలి**
**చిత్తూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి భీమారావు**





**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరులను స్మరించుకోవడం మన బాధ్యతని, వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమ రావు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం చిత్తూరు ఆర్మ్ రిజర్వు పేరడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. చిత్తూరు జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమ రావు, కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, స్మృతి పరేడ్‌కు హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

జిల్లా జడ్జి ఈ.భీమరావు మాట్లాడుతూ పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించు కుంటామన్నారు. ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎవరికి ఏసమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలొడ్డి విధులు నిర్వహిస్తున్నారని, పోలీసు లకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. జిల్లాలోని పోలీసులు అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదు కుంటామన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అన్నారు. శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తున్న పోలీసులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుంద న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న పోలీసు దళాలపై జరిగిన దురదృష్టకర సంఘటనను గుర్తు చేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకోవడం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని అన్నారు. దేశానికి, సమాజానికి పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ద్వారా వారి ధైర్యం, శ్రేయోభిలాషతను గౌరవిస్తున్నామన్నారు. అమర వీరుల త్యాగాలు భారతదేశం కోసం ఇచ్చిన అత్యున్నత సేవల కిందకు వస్తాయని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరం మదిలో దాచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతలు నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారి త్యాగాల స్మరణే మన బాధ్యత అని ఆయన సూచించారు. తదనంతరంజిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణాత్మకమని, వారి స్ఫూర్తితో పోలీసు శాఖ నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తుందన్నారు. అమరవీరుల సంస్మరణ ద్వారా ప్రతి ఒక్కరికి దేశభక్తి, విధిపట్ల నిబద్ధత, సేవాభావం వంటి విలువలు తక్కించుకోవాలని ఎస్పీ గారు అన్నారు. "పోలీసులు దేశ రక్షణకు సమానమైన సేవలను అందిస్తారు. వారి ప్రాణాలు అర్పించడం వల్లే సమాజంలో శాంతి, భద్రతలు కాపాడబడుతున్నాయి" అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులు చూపిన ధైర్యం, క్రమశిక్షణ ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమని, వారు చూపిన మార్గంలో కష్టాలను తట్టుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసు శాఖ నిస్వార్థంగా పనిచేసే సేవా భావం, ధైర్యసాహసాలు ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోతాయని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత, శాంతి స్థాపనకు కట్టుబడిన వారని స్పష్టం చేశారు. అదే విధంగా, పోలీసు అమరవీరుల స్మారక స్థూపాలకు ప్రతి ఒక్కరూ ఆరాధనగా నివాళులు అర్పించాలన్నారు. అమరులైన వారి కోసం శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరులైన పోలీసు కుటుంబాల వారిని శాలువతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. జి. నాగేశ్వర రావు, చిత్తూరు డిఎస్పీ టి.సాయినాథ్, పలమనేరు డి.ఎస్పీ ప్రభాకర్, కుప్పం డి.ఎస్పీ పార్థసారథి, ఏఆర్ డిఎస్పిలు ఇలియాస్ బాష, మహబూబ్ బాష, పట్టణంలోని సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఉదయ్‌కుమార్ పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.



# సమతుల్య ఆహారంతో లోప వ్యాధుల నివారణ సాధ్యం

**చిత్తూరు డిఎంహెచ్ఓ ప్రభావతి దేవి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సమతుల్యా ఆహారం తీసుకోవడం ద్వారా లోప వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి తెలిపారు. సోమవారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ అయోడీన్ లోప వ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్ఓ ప్రభావతి దేవి మాట్లాడుతూ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అయోడీన్ అనే సూక్ష్మ మూలకం లోపం వల్ల లేదా తగినంత మోతాదు లో తీసుకోక పోవడం వల్ల మన శరీరంలో కొన్ని జీవక్రియలు మందకొడిగా జరగడం వల్ల ముఖ్యంగా మహిళలలో ఋతుస్రావ సమస్యలు, గర్భ ధారణ సమస్యలు, చెవిటితనం,మూగ పిల్లలు జన్మించడం, గర్భస్రావాలు,, బుద్ధి మాంద్యం పిల్లలు పుట్టడం,మరగుజ్జులుగా ఎదగడం, వెంట్రుకలు రాలిపోవడం , నిద్రలేమి, స్థూలకాయం వంటి ఆరోగ్య సమస్యలు థైరాయిడ్ గ్రంధి సరీగా పని చేయకుండా పోవడం వల్ల జరుగుతుంది. కావున రోజువారీ ఆహారంలో ముల్లంగి, క్యాబేజీ, కట్టపెండళం, నూలుకోల్, కాలిఫ్లవర్ వంటివి తక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. అయోడీన్ ఉప్పును వాడటం,తక్కువగా పాలు త్రాగడం, కోడిగుడ్డులోని పచ్చసొన తినడం, సముద్రపు చేపలు తినడం వంటివి చేయాలని, తరచూ రేడియేషన్‌కు గురికావడం, ఎక్స్‌రేలు ఎక్కువగా తీసుకోకుండా చూసుకోవాలని, గర్భనిరోధక మాత్రలు వాడకం తగ్గించాలి,ఎరువుల వాడకం తగ్గించాలని,నవ్వుచున్న సూర్యుడు గుర్తు ఉన్న ఉప్పు నే వాడాలని సూచించారు. ఈ థైరాయిడ్ రెండు విధాలుగా వస్తుందని హైపో థైరాయిడ్, హైపర్ థైరాయిడ్. ఏది వచ్చిన జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుందని కావున ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 66 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ వెంకటరావు పరిపాలన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా 66 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి జిల్లా అదనపు ఎస్పీ 66 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని అదనపు ఎస్పీ అడ్మిన్ వెంకట్రావు జిల్లా ప్రజలకు తెలిపారు.



# స్టేడియంను అద్దెకిచ్చి విలువలను తగ్గిస్తున్నారు : ఓబుల్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎంతో చరిత్ర కలిగిన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తారకరామా స్టేడియాన్ని ప్రైవేటు వాణిజ్య కార్యక్రమాలకు అద్దెకిచ్చి యూనివర్సిటీ విలువలను తగ్గిస్తున్నారని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఓబుల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26వ తేదీన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి స్టేడియం అధిక ఇవ్వ డంపై అభ్యంతరం చేస్తూ వెంటనే అనుమతిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు వాణిజ్య కార్యక్రమాలకు అద్దెకిచ్చి భారీ ఎత్తున ఎంట్రీ ఫీజు వసూళ్లు చేసుకుని నైతిక విలువలు తగ్గిస్తున్నారని మండిపడ్డారు. స్టేడియంలో గతంలో అనేక కార్యక్రమాలు జరిగాయి కానీ ఎప్పుడు కూడా ఎంట్రీ ఫీజు పెట్టి భారీ మొత్తంలో వసూలు చేయలేద న్నారు. భారీ ఎత్తున ఎంట్రీ ఫీజు వసూలు చేస్తున్న యూనివర్సిటీ ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారు. దీంతో యూనివర్సిటీ అధికారులకు భారీ ఎత్తున అవినీతిగా పాల్పొన్నట్లు ఆరోపణలు ఉన్నాయ న్నారు. బుక్ మై షో యాప్ ద్వారా టికెట్లు విక్రయించి సుమారు నాలుగు కోట్ల రూపాయలను వసూలు దోచుకున్నారని మండిపడ్డారు. కేవలం యూనివర్సిటీ స్టేడియంలో సమాజ అవసరాల కొరకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థుల కొరకు స్టేడియం కేటాయించా లన్నారు. కానీ అధికారులు తమ స్వార్థం కోసం ప్రైవేటు కార్యక్రమాలను స్టేడియంను అద్దెకిచ్చి దోచుకుంటూ భారీ అవినీతికి పాల్పడినట్లు తెలిపారు.



ప్రవేట్ స్టేడియంలో అద్దెకిచ్చి విద్యార్థి హక్కులను కలరాస్తూ విద్యార్థులు స్టేడియంలోకి వెళ్లాలంటే భారీ ఎత్తున ఎంట్రీ ఫీజుకట్టాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 8 వేల రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి స్టేడియంలోకి ప్రవేశించాలా అనడం ఇది విద్యార్థుల, ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించారన్నారు. వెంటనే స్టేడియంలో నిర్వహించే కార్యక్రమానికి విద్యార్థులను అనుమతి ఇవ్వాలని లేని పక్షంలో అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనుమతుల్లో అవినీతికి పాల్పడిన అధికారులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపి చెప్పారు.



## మహబూబ్ సుభాని దర్గాలో ఘనంగా గార్మీ వేడుకలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ మసీదు వీధిలో వెలసిన మహబూబ్ సుభాని దర్గాలో గార్మియా పండుగ సందర్భంగా దర్గాలో జెండాను ఆవిష్కరించి, దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం హిందూ ముస్లిం సభ్యులందరికీ దాదాపు 2000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా సభ్యులు హమీద్ ఖాన్, పూలన్ భాష, జియావుద్దీన్, ఉస్మాన్, హమీద్ ఖాన్, మున్నా ఫయాజ్, తాజు, గౌసి, రఫీ, సాబీర్, నౌషాద్, యాకూబ్, యువతీ యువకులు గ్రామస్తులు, ముస్లింలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కు 32 పిర్యాదులు**

**హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ పరిష్కార వేదిక కార్యక్రమంలో 32 వినతులు వచ్చాయి. వర్షాలు కురుస్తున్న సమయంలో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చేపట్టాలని, ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడా నీరు నిలవకుండా చేయడం పట్ల నగరపాలక సంస్థ అధికారులను ప్రజలు ప్రశంసించారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ వద్ద రోడ్డు పక్కన మద్యం సేవిస్తున్నారు అని, అరికట్టాలని పలువురు వినతులు అందించారు. అన్ని వినతులను హెల్త్ ఆఫీసర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని, ఆ దిశగా అధికారులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డి.ఈ లు, సెక్రటరీ రాధిక, ఏ.సి.పి బాలాజీ, రమణ, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్,రవి, మేనేజర్ హాసీమ్, అకౌంటెంట్ రమేష్, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖధికారి హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

## తొట్టంబేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌కు 178 వినతలు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తొట్టంబేడు మండలం ప్రజా దర్బారుకు 178 అర్జీలు వచ్చాయని తొట్టంబేడు మండలం ఎంపీడీవో తెలిపారు. డిపార్ట్మెంట్ వారిగా అర్జీలు రూపంలో ప్రజలు వివిధ గ్రామాలలో వినతలు ఇవ్వడం జరిగింది. సమస్యలు పరిష్కారం కొరకు రెవెన్యూ డిపార్ట్మెంట్ 69. పెన్షన్లు కొరకు 30. గ్రామాలలో సిమెంట్ రోడ్లు కొరకు 15. సైడ్ కాలవలు కొరకు 12. ఎడ్యుకేషన్స్ సంబంధించి 02. కరెంట్ డిపార్ట్మెంట్ సమస్యలు పరిష్కారం కొరకు 14. ఎండోమెంట్ డిపార్ట్మెంట్స్ 02. ఎన్ఆర్ఈజీఎస్ 02. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ 06. ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ 02. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ 02. వెలుగు డిపార్ట్మెంట్ 02. హౌసింగ్ డిపార్ట్మెంట్ 10. పోలీస్ శాఖకు 10 మొత్తం 178 అర్జీలు తెలిపారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన శ్రీకాళహస్తి గౌడ సంఘం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బి సుధీర్ రెడ్డిని కలిశారు. శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం గౌడ కులస్తులను సభ్యులుగా చేర్చి తద్వారా సర్వసభ్య సమావేశం నిర్వహించి గౌడ్ సంఘాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుకాల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఎనలేని సేవలు



అందించినటువంటి ది శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం మన గౌడ కులాన్ని కాపాడమని తెలిపారు. అనంతరం కమ్యూనిటీ భవనంలో సర్దార్ గౌతు లచ్చన్నకి పాలాభిషేకం చేశారు. సమావేశం అనంతరం స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ్ కమ్యూనిటీకి టిడిపి పార్టీ అండగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గౌడ కులస్తులందరూ సమస్య ఏదైనా నేరుగా కమిటీ సభ్యులు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు బుసినేని రాజశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణస్వామి గౌడ్. శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పర్వతాల చంద్రశేఖర్ గౌడ్. అధ్యక్షులు తిరుకాల ఆనంద గౌడ్. తిరుపతి జిల్లా కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షులు త్రిపురాంత. బత్తయ్య గౌడ్ సొసైటీ ప్రెసిడెంట్ నాసిన కన్నయ్య గౌడ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన వాగ్దానాలన్నిటిని వెంటనే అమలు చేయాలి

– ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కో– కన్వీనర్ మున్నా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సభ్యత్వ నమోదు చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రవీణ్ మున్న మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్నటువంటి అమ్మ ఒడి వసతి దీవెన విద్యాధీన డబ్బులను వెంటనే విడుదల చేయాలని అలాగే ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థుల కోసం చేసినటువంటి వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను నేరుగా కళాశాల యాజమాన్యాల అకౌంట్లోకి జమ చేస్తామని చెప్పినటువంటి మాటను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా మూడు నెలలు పైపడుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎక్కడా కూడా విద్యార్థుల పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ గురించి ప్రస్తావన తీసుకుని రాలేదు అన్నారు డిగ్రీ బీటెక్ చదువుతున్నటువంటి విద్యార్థులకు డిసెంబర్ నెల నుండి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి ఈ నేపథ్యంలో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు ఫీజులు కడితేనే పరీక్షలు రాయనిస్తామని మొండివైఖరి వ్యక్తం చేస్తున్నాయి కావున విద్యాశాఖ మంత్రినారా లోకేష్ వెంటనే చొరవ తీసుకొని విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు చదువుకోవడం కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని వారు కోరారు లేనియెడల విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్ విగ్నేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట కాలవను ఆక్రమణల నుండి కాపాడండి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండల తహాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తహాసిల్దార్ కు కార్మిక సంఘ నేత చాపల వెంకటేశ్వర్లు, న్యాయవాది చంద్రగిరి హరిబాబు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట మండలంలోని సర్వే నంబర్ 169 లో మందబైలు నుండి ప్రవహించే ఏటి కాలువ ఎల్. ఏ సాగరం మీదుగా విన్నమాల పుదురు మీదుగా వెళుతుందని .ఈ కాలవను బడా బాబులు కబ్జా చేసారని కబ్జా వల్ల తేలికపాటి వర్షాలు కురిస్తేనే ఎల్.ఏ సాగరంలోని సాగు చేసుకున్న భూములు చెరువులను తలపిస్తున్నాయనితెలిపారు అంతేకాకుండా ఈ ప్రాంతంలో వెళుతున్న జాతీయ రహదారి నిర్మాణం వల్ల పంట కాలువ కనుమరుగైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు . భారీ వర్షాలు వల్ల లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధం లో చిక్కుకునే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పంట కాలువను కూడా ఆక్రమించి వెంచర్లు నిర్మించడానికి సిద్ధమవుతున్నారని దీనివల్ల ఈ ప్రాంతమంతా



కూడా వరద ముప్పు ప్రాంతం అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు నాయుడుపేట తాహాసిల్దార్ వారు తక్షణం జోక్యం చేసుకొని పంట కాలువ సర్వే చేసి హద్దులు చూపి పంట కాలను కాపాడాలని వారు కోరారు అంతకుముందు వంట కాలవలు ఆక్రమించు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీఆర్వో సర్వేయర్ , రిపోర్ట్ పంపాలని ఆమె ఆదేశించడం జరిగింది.

## దాడులు టీడీపీ సంస్కృతి కాదు : నెలవల

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలో జరుతున్న దాడులుకు తెలుగుదేశం పార్టీ సంస్కృతి కాదని తెలుగుదేశం పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఇంటిపై జరిగిన దాడులపై అయన స్పందించారు.మండలంలోని శిరసనంబేడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకురల సమావేశంలో అయన మాట్లాడుతూ మాజీ ఎన్.డి.సీ.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పెంచి పోషించిన వాళ్లే,గతంలో వైసీపీ పార్టీ లో ఉన్న వాళ్లే దాడులు చేస్తున్నారని వారన్నారు.గతంలో గ్రీన్ ప్యానెల్ ఘర్షణలలో ఇప్పుడు దాడులకు పాల్పడిన వారిని ఉపయోగిం చి గ్రీన్ ప్యానెల్ యాజమాన్యం పై దాడులు చేసింది వైసీపీ వారే అని వారు గుర్తుచేశారు.గతంలో ఆటోల ద్వారా,ట్రాక్టర్ ల ద్వారా భారీగా మద్యం సరఫరా చేసి బెల్టు షాపులకు వేసి ఇప్పుడు సిండికేట్ గురించి మాట్లాడే అర్హత వారికీ లేదని తెలియచేశారు.గతంలో మీ వైసీపీ పార్టీలో ఉన్న వారు మీ పై దాడులు చేస్తున్నారు అంటే అవి మీ వ్యక్తిగత గొడవలే కానీ తెలుగుదేశం పార్టీ కి ఎలాంటి సంబంధం లేదన్నారు.అధికారం ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులు తెగబడితే మా నాయకులు సీయం చంద్రబాబు నాయుడు ఒప్పుకోరని తెలియచేసారు. ఇలాంటి పారదర్శకమైన పరిపాలన చేస్తున్న చంద్రబాబు నాయుడు పై వేలెత్తి చూపి అడిగే అర్హత ఎవరికీ లేదన్నారు.చట్టం తన పని తాను చేసుకొని పోతుందని చట్టానికి ఎవరు సహకరించాల్సిన అవసరం లేదన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎ పంచాయతీ లేని దాడులు గొడవలు ఒక్క పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు పంచాయతీలో ఎందుకు జరుతున్నాయని వారు ప్రశ్నించారు. ఇప్పటితో గొడవలకు దాడులకు పులుస్టాప్ పెట్టి శాంతియుతంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, రాజారెడ్డి, పునబాక పోలయ్య, కాంద్ర రమణయ్య, రాపూరు పరుశరామ్,ఉదయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.